


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 02-08-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 281 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### సమాజ గతికి మార్పు, ఉన్నత విద్యకు సంకేతాలు

# విశ్వవిద్యాలయాలు

### విద్యా సంస్కరణలకు నాంది ఏయూ .. సమ్మిళిత ప్రగతికి వర్సిటీలు వేదికలు కావాలి

### రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్




అట్టడుగు వర్గాలకు విద్యాను చేరువ చేయడానికి డిజిటల్ విద్య విధానం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. భారతీయ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరికీ విద్యను చేరువ చేస్తోందన్నారు. విద్యా సంస్కరణలను తీసుకురావడం వలన సామాజిక మార్పులకు విశ్వవిద్యాలయాలు నాంది పలకాలన్నారు. ఉన్నత విద్యా సంస్థల్లో పరిశోధనలను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందించడం జరుగుతోందన్నారు. తద్వారా మేకిన్ ఇండియా సాకారం అవుతుందన్నారు.

నాణ్యమైన విద్యను అందించే దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం తన తరువాయి 6లో..



విశాఖపట్నం : సమ్మిళిత ప్రగతికి విశ్వవిద్యాలయాలు వేదికలుగా నిలవాలని రాష్ట్ర గవర్నర్, ఆంధ్రవిశ్వవిద్యాలయ చాన్సలర్ బిశ్వ భూషన్ హరి చందన్ అన్నారు. గురువారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అవసరమైన సూచనలు, ఆలోచనలను విశ్వవిద్యాలయాల నుంచి రావాలన్నారు. సమాజ గతిని మార్చి, ఉన్నత విద్యను అందించే కేంద్రాలుగా వర్సిటీలు నిలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రపంచీకరణ సమాజంలో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయని, సమాజ ఆర్థిక, సామాజిక ప్రగతికి సృజనాత్మకత, విజ్ఞానం ఎంతో అవసరమన్నారు. సాంకేతికత అభివృద్ధిని మనకు చేరువ చేసిందని, సంస్కృతి జీవనంలో ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. సృజనాత్మక ఆలోచనలతో పనిచేయడం విద్యార్థులకు ఎంతో ప్రధానమన్నారు. ఆచార్యులు తమ జ్ఞానాన్ని విద్యార్థుల్లో పంపాలని, దీనిని స్వీకరించి విలువలతో విద్యార్థులు ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.

# పొగడ్తలతోనే పుణ్యకాలం గడిచిపోయింది

- సభా సమావేశాలలో అధికార పార్టీపై విమర్శల వెల్లువ
- ఇసుక కొరతతో రోడ్డునపడిన భవన నిర్మాణ కార్మికులు
- చంద్రబాబును విమర్శించడమే సభా మర్యాదా?
- స్థానిక మంత్రికి నీటి సమస్యపై అవగాహనారాహిత్యం
- తెలుగుదేశం ఎమ్మెల్యేలు వెలగపూడి, గణబాబు



విశాఖపట్నం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేశాక తొలిసారి జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆద్యంతం సీఎం జగన్ మోహన్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తడంతోనే సమావేశాల సమయం గడిచిపోయిందని, సీఎం జగన్‌ను తన మంత్రులు, ఎమ్మెల్యేలు దైవాంశ సంభూతులైన జీసస్, అల్లా, గౌతమ బుద్ధ తదితర దేవుళ్లతో పోల్చి పొగడడంతో సరిపోయిందని విశాఖ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆరోపించారు. గురువారం స్థానిక హోటల్‌లో ఎమ్మెల్యేలు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా జగన్ ప్రభుత్వంలో అప్రజాస్వామికంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారని, రాజకీయాలలో అపార అనుభవం కలిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు, సలహాలు తీసుకోకుండా ఆయనను చిన్న చూపు చూస్తూ కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని, ఇది సభా మర్యాదలకు విరుద్ధమని అన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడుతుంటే మైకు కట్ చేసేవారని వాపోయారు. నూతనంగా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ అవినీతి ఆరోపణల పేరుతో అన్ని పనులూ నిలిపివేశారని, మళ్లీ ఆ పనులన్నీ ఎలా పునరుద్ధరణ చేస్తారో స్పష్టత లేదనీ అన్నారు. టీడీపీ హయాంలో నిర్మించిన తరువాయి 2లో..

# జగన్, కేసిఆర్ భేటీ

- అపరిష్కృత సమస్య, నదీ జలాల తరలింపుపై చర్చ
- తెలంగాణ గవర్నర్ నరసింహన్‌ను కలిసిన జగన్



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి సమావేశం ముగిసింది. గోదావరి జలాల మళ్లింపు, రాష్ట్ర విభజన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సుమారు మూడు గంటలకు పైగా జరిగిన సమాలోచనల్లో ప్రధానంగా గోదావరి జలాల్ని శ్రీశైలానికి తరలించడంపై చర్చ జరిగినట్టు సమాచారం. గత జూన్ 28న జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా గోదా వరి జలాల్ని శ్రీశైలానికి తరలించేం దుకు ఇరు రాష్ట్రాల ఇంజినీర్ల కమిటీలు కొన్ని ప్రతిపాదనలు తయారు చేశాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశంలో వాటన్నింటిపైనా చర్చించినట్టు తెలుస్తోంది.

గోదావరి జలాలు ఎక్కడి నుంచి తరలిస్తే మంచిది? నీటిని ఏ తరువాయి 2లో..

# తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ షెడ్యూల్ విడుదల

### 7న వెలువడనున్న నోటిఫికేషన్

ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీలో కరణం బలరాం, ఆళ్ల నాని, కోలగట్ల వీరభద్ర స్వామి.. తెలంగాణలో యాదవ రెడ్డి స్థానాల్లో కొత్త వారిని ఎన్నుకునేందుకు వీలుగా షెడ్యూల్ జారీ చేసింది. గతంలో తెదేపా నుంచి కరణం బలరాం, వైకాపా నుంచి ఆళ్ల నాని, కోలగట్ల వీరభద్రస్వామి ఎమ్మెల్సీలుగా ఉండేవారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వీరంతా ఎమ్మెల్యేలుగా తరువాయి 2లో..

# దిగి వచ్చిన పాకిస్థాన్

ఇస్లామాబాద్ : అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) తీర్పుతో కంగు తిన్న పాకిస్థాన్ ఎట్టకేలకు దిగి వచ్చింది. కమాండర్ కుల్‌భూషణ్ జాదవ్‌తో భారత దేశ దౌత్యవేత్తలు మాట్లాడేందుకు అవకాశం కల్పించింది. శుక్రవారం ఆయనను కలిసేందుకు అవకాశం ఇస్తామని భారత దేశానికి తెలిపింది. భారత దేశం స్పందన కోసం ఎదురుచూస్తోంది.

జూలై 18న ఐసీజేలో పాకిస్థాన్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. పాకిస్థాన్ మిలిటరీ కోర్టు భారతదేశానికి చెందిన తరువాయి 2లో..

### రాజమండ్రి సెంట్రల్ జైల్లో

# ఖైదీలకు హెచ్ఐవీ!

### డిప్యూటీ సూపరింటెండెంట్ ఎస్.రాజారావు వెల్లడి

రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం (సెంట్రల్ జైలు)లో 27 మంది ఖైదీలకు హెచ్ఐవీ ఉన్నట్టు డిప్యూటీ సూపరింటెండెంట్ ఎస్.రాజారావు వెల్లడించారు. సెంట్రల్ జైలు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. 27 మంది ఖైదీల్లో 19 మంది జైలుకు వచ్చేటప్పుడే తమకు హెచ్ఐవీ ఉన్న విషయాన్ని తెలియజేశారని.. మరో 8 మంది మాత్రం తమకు చెప్పలేదన్నారు. ముందుగా తెలియజేసిన వారికి అందుకు తగిన మందులు అందజేస్తున్నట్లు డిప్యూటీ తరువాయి 2లో..




# స్పిల్‌వే లేకుంటే నీరు ఎలా మళ్లుతోంది?



### పోలవరాన్ని ఆపేస్తే కలగానే మిగిలిపోతుంది

### జగన్ చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమైంది

### సీఎంపై చంద్రబాబు వ్యంగ్యాస్త్రాలు

అమరావతి: పోలవరానికి పునాదులే పడలేదని సీఎం జగన్ పాదయాత్రలో ఎగతాళి చేశారని.. స్పిల్ వేలో ఉండే రివర్స్ స్లూయిజ్ గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల వరద నీటిని ఎలా మళ్లించారని తెదేపా అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. అవహేళనలు, ఆరోపణలను ఎదుర్కొంటూనే పోలవరం 70శాతం నిర్మాణం పూర్తిచేసినట్లు చెప్పారు. ఇంతచేసినా తరువాయి 2లో..

# అన్నక్యాంటీన్ల మూసివేతపై బొత్స క్లారిటీ

అమరావతి: అతితక్కువ ధరలకు ఆహారాన్ని అందించడానికి ఉద్దేశించిన క్యాంటీన్లను ప్రజలకు మరింత ఉపయోగపడే రీతిలో తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సంకల్పించిందని, వీటి నిర్వహణలో ఉన్న లోటుపాట్లని సరిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నామని పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. క్యాంటీన్లను మూసివేసే ఆలోచనేదీ లేదని స్పష్టం చేశారు. త్వరలోనే మార్పు చేర్పులతో రాయితీపై ఆహార క్యాంటీన్లను ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. అన్న క్యాంటీన్ల మూసివేతపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలతో పాటు మీడియాలో వస్తున్న కథనాలపై ఈ మేరకు ఆయన స్పందించారు. పట్టణ ప్రాంతాల్లో గతంలో నిర్మించిన 182 అన్న క్యాంటీన్లలో చాలా వరకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా ఏర్పాటు చేశారని, వీటివల్ల ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికలకు ముందు ఎంతో హడావుడిగా, తరువాయి 2లో..



# బాలలకు సాంఘిక, మానసిక రక్షణ అవసరం

## ఎన్ సి పి సి ఆర్ సభ్యులు డా. ఆర్.జి. ఆనంద్



విశాఖపట్నం : బాలలకు భౌతిక రక్షణే కాకుండా మానసిక సాంఘిక రక్షణ కూడా అవసరమని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా.ఆర్. జి. ఆనంద్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బాలల హక్కుల ఉల్లంఘనపై మనోవేదన పరిష్కార సదస్సును నిర్వహించారు. సదస్సు ప్రారంభం ముందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్న పిల్లలను భౌతికంగానే కాకుండా మానసికంగా, సాంఘికంగా హింసించడం లేదా ఇబ్బంది పెట్టడం వారి హక్కులను హరించడమే అవుతుందన్నారు. అటువంటి సంఘటనలను, సామాజిక పరిస్థితులను గుర్తించి న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు కమిషన్ సదస్సులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. దేశంలో 721 జిల్లాల్లో న్యాయ సదస్సులు, వీటిలో 150 వెనుకబడిన జిల్లాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల ముందుగా కమిషన్ కు చెందిన కార్యకర్తలు జిల్లాకు వచ్చి పాఠశాలలు, ఆసుపత్రులు, కర్మాగారాలు, గ్రామాలు లో పర్యటించి సమస్యలపై అధ్యయనం చేశారన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ సంస్థల నేతృత్వంలో కమిషన్ కు బాలల సమస్యలపై పరిష్కారానికి కోరుతూ దరఖాస్తు లేదా ఫిర్యాదు చేసేందుకు వారికి అవగాహన కల్పించారన్నారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న సదస్సులు వాటి నిబద్ధత పై విలేకరులు అడుగగా రిజిస్ట్రేషన్ లేని, ప్రభావితమైన సేవలు అందించాలేని వాటిని గుర్తించి రద్దు చేస్తామన్నారు. బాలికలపై అత్యాచారాలను గురించి ప్రశ్నించగా దీనిపై పార్లమెంటు చట్టం చేసిందని, నేర శిక్షాస్మృతి లోనికి వచ్చినందున ఆ దిశగా చర్యలు ఉంటాయన్నారు. బాలల హక్కుల పరిరక్షణ పై కమిషన్ చేపడుతున్న చర్యలను గురించి విశాఖలో నున్న గవర్నర్ గారితో కూడా చర్చించినట్లు తెలియజేశారు. అనంతరం బాలలు, స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన ఫిర్యాదులను కమిషన్ స్వీకరించింది. సంబంధిత అధికారులను పిలిచి తక్షణం పరిష్కరించవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. అల్లిపురం జెండా చెట్టు వద్ద తాగుబోతులు మహిళలను పిల్లలను వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అదే విధంగా చిన్నముషిడివాడ , గంగవరం ప్రభుత్వ పాఠశాలల్లో కూడా తాగుబోతులు అసాంఘిక కార్యకలాపాలను చేస్తున్నట్లుగా వచ్చిన ఫిర్యాదులు అనుసరించి కమిషన్ వెంటనే చర్యలు తీసుకోమని పోలీసు వారిని ఆదేశించారు. గంటలోపుగా పై మూడు ప్రదేశాలలోనూ తనిఖీలు నిర్వహించి, తాగుబోతుల పై చర్యలు చేపట్టారు పోలీసులు. వెంటనే స్పందించినందుకు సి.సి.ఆర్.సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.బంగారు పాపను కమిషన్ వారు అభినందించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్, ట్రైనీ కలెక్టర్ ప్రతిష్ట, ఎన్. సి. పి. సి. ఆర్ కన్సల్టెంట్ రామన్ కే. గౌర్, ఏ.పీ.ఎస్.సి.పి.సి.ఆర్ .చైర్ పర్సన్ గంటా హైమావతి,సభ్యులు పి. పద్మలత, కే. అప్పారావు, వి. గాంధీబాబు, పి.వి.వి.ప్రసాద్, వి. ఎస్. వి.కృష్ణ కుమార్, జెసి 2 వెంకటేశ్వరరావు, జడ్పీ సీ.ఈ.వో రమణ మూర్తి, ఆర్డీవోలు గోవిందరావు, సీతా రామారావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీ.డీ విజయ, జిల్లా బాలల సంరక్షణాధికారి సత్యనారాయణ, పోలీస్, కార్మిక, నగరపాలక, విద్య శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బాలలు పాల్గొన్నారు.

## ఎన్ఎంసి బిల్ కి వ్యతిరేకంగా డాక్టర్ల నిరసన




సింహాచలం: 72 వ వార్డు సింహాచలం గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఎన్ ఎం సి బిల్ కి వ్యతిరేఖంగా ఆరోగ్యకేంద్రంలోని సీనియర్ డాక్టర్లు జూనియర్ డాక్టర్లు ఫ్లకార్డు ప్రదర్శించి నిరసన వ్యక్తంచేస్తూ ర్యాలీ నిర్వహించారు .

ఈ సంధర్భంగా ఐఎంఈ జాయింట్ సెక్రటరీ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ఎటువంటి విద్యార్హతలు లేకుండా 6 నెలలు ట్రైనింగ్ ఇచ్చి ఏవిధంగా డాక్టర్లగా అర్హత కల్పిస్తారు .

మాకుకూడా ఇదేవిధంగా ట్రైనింగ్ ఇచ్చి ఉన్నతపదవులు కల్పించగలరా అంటూ ప్రభుత్వ విధానాన్ని దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యాధికారి వాసుదేవరావు డాక్టర్ పార్వతి వాసుభాను డాక్టర్ మురళీ జూ డాక్టర్లు పాల్గొన్నారు.

## 17 వార్డు సచివాలయాలకు ప్రతిపాదనలు

నర్సీపట్నం : మున్సిపాలిటీలో వార్డు సచివాలయాల ఏర్పాటుకు సరిహద్దులు గుర్తించి, పలు ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రకటించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మున్సిపాలిటీలో 61,540 జనాభా ఉన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఎనిమిదేళ్లలో పెరిగిన జనాభా అంచనాగా 10.38 శాతం కలుపుకొని 68,897 మంది ఉండవచ్చునని అధికారులు నిర్ధారించారు. ఈ లెక్కల ప్రకారం మున్సిపాలిటీలో ప్రతి నాలుగు వేల జనాభాకి ఒక వార్డు సచివాలయం చొప్పున 17 అవసరమని ప్రభుత్వాన్ని నివేదించారు. కమిషనర్ కృష్ణవేణి ఆదేశాల మేరకు ఈ వార్డు సచివాలయాలకు సంబంధించి సరిహద్దులు గుర్తించి ఆ వివరాలను మున్సిపాల్, తహశీల్దార్, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచారు.

## వరి పంట బీమాకు 21 వరకు గడువు

కోటవురట్ల : వరి పంటకు బీమా చేయించుకునేందుకు ఈ నెల 21వ తేదీ వరకు గడువు ఉందని, పంట రుణాలు తీసుకోని రైతులందరూ బీమాలో చేరాలని వ్యవసాయాధికారి సోమశేఖర్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా సౌకర్యాన్ని కల్పిస్తోందన్నారు. రూపాయికే రైతులు బీమా పొందవచ్చునన్నారు. పంట నష్టపోతే పరిహారంగా రూ.29వేలు పొందే అవకాశం ఉందన్నారు. గ్రామం యూనిట్‌గా పరిహారాన్ని అందిస్తారని తెలిపారు. నారు పెంచి నాట్లు వేయలేకపోయినా 25 శాతం పరిహారం అందుతుందన్నారు.

## వాలంటీర్ల సంఖ్య పెంచాలని వినతి

గొలుగొండ : కొమిర పంచాయతీ శివారు గ్రామం కోతులపాలెంలో 230 కుటుంబాలు ఉండగా ముగ్గురే వాలంటీర్లను నియమస్తుండటంపై కొమిర గ్రామానికి చెందిన రాజు, కిలపర్తి పెద్దిరాజు, అప్పలనాయుడు ఎంపిడిఒ డేవిడ్‌రాజుకు ఫిర్యాదు చేశారు. సుమారు ఐదుగురు వాలంటీర్ల అవసరమని పేర్కొన్నారు. ఈదిశగా నియామకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## తామరం సొసైటీకి త్రిసభ్య కమిటీ నియామకం

మాకవరపాలెం : తామరం సొసైటీ పాలకవర్గం గడువు బుధవారంతో ముగియడంతో ప్రభుత్వం త్రిసభ్య కమిటీని నియమించింది. గురువారం వీరు బాధ్యతలు చేపట్టారు. తామరం సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్‌గా పిపి.అగ్రహారం మాజీ సర్పంచ్ పాసపు నాగేశ్వరరావు, సభ్యులుగా చామంతిపురానికి చెందిన బడ్డు గోవిందరావు, గిడుతూరుకు చెందిన మూకల సత్యనారాయణ పేర్లను నిషేదించడంతో ప్రభుత్వం వీరిని నియమించింది.

## బాధ్యతాయుతంగా పని చేయండి

- గ్రామ వాలంటీర్లకు ప్రభుత్వ విప్ "బూడి "పిలుపు - దేవరాపల్లిలో ఎంపిక పత్రాలు పంపిణీ



దేవరాపల్లి :- రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నవరత్నాలు ద్వారా అందించవలసిన సేవలను పారదర్శకంగా , నిజాయితీగా, భాధ్యతా యుతంగా పని చేయాలని గ్రామ వాలంటీర్లకు ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు పిలుపునిచ్చారు . మండల కేంద్రంలొని ద్రోణంరాజు అడిటోరియంలో గురువారం గ్రామ వాలంటీర్లుగా ఎంపికైన 325 మందికి నియామిక పత్రాలను అందజేసారు .అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .రాష్ట్రంలో అవినీతిరహితంగా పాలన అందించడమే ముఖ్యమంత్రి వై ఎస్ .జగన్మోహన రెడ్డి ద్వేయమన్నారు .గ్రామంలో వాలంటీర్లు వివాదాలకు పొకుండా ,క్రమశిక్షణ ,ఓర్పుతో ప్రజలకు జవాబుదారిగా ఉండి పని చేయాలన్నారు . అందుకు సీఎం జగన్మోహన రెడ్డి పాలనకు మంచి గుర్తింపు రావాలన్నారు .గ్రామ వాలంటీర్లు ,సచివాలయం ఉద్యోగుల నియామకం ఈ పథకం జగనన్న రూపకల్పనేనన్నారు ,దీనితో లక్షలాది మంది నిరుద్యోగుల కళ్లలో అనందం కనిపిస్తుందన్నారు .ఈ అవకాశాన్ని ప్రతి వాలంటీర్ సద్వినియోగం చేసుకోవాలని ,ప్రజల నుంచి మన్ననలు పొందాలని కొరారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ,వై ఎస్ ఆర్ సి పి నాయకులు కిలపర్తి భాస్కరరావు ,మండల ప్రత్యేక అధికారి జి .మహ లక్ష్మి ,ఎంపీడీఓ సి .హెచ్ సుబ్బా లక్ష్మి ,తహశీల్దార్ జె .రమేష్ బాబు ,మండల విద్య శాఖాధికారి సి .హెచ్ రవీంద్రబాబు ,ఎస్ ఐ .పి. నరసింహమూర్తి ,కర్రి సత్యం ,బురే బాబురావు , కోటిపల్లి నాయుడు ,కె .వి రమణ ,శరారి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### బంగారం దొంగతనాలకు పాల్పడుతున్న

# ఇద్దరు దొంగలు అరెస్టు



నాతవరం : వివిధ ప్రాంతాల్లో బంగారం దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసి కోర్టుకు తరలించడం జరిగిందని నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పలనాయుడు తెలిపారు. కోటనందూరు మండలం బిళ్లనందూరు గ్రామానికి చెందిన బత్సా వీరబాబు, పైల గోవిందు వీరిద్దరు పగటి పూట ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళాలు పగులకొట్టి ఇంట్లోకి చొరబడి దొంగతనాలకు పాల్పడ్డా రన్నారు. నాతవరం, గొలుగొండ, కేడిపేట, కొయ్యూరు, మాకవర పాలెం, రాజఒమ్మంగి ప్రాంతాల్లో తొమ్మిది చోట్ల సుమారు 18 తులాల బంగారం దొంగత నాలకు పాల్పడ్డారన్నారు. వీరిని పట్టుకొని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ, కోటవురట్ల ఎస్సై మధుసూధనరావు, గొలుగొండ ఎస్సై నారా యణరావు, నర్సీపట్నం రూరల్ ఎస్సై రవికుమార్‌లు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరం



రోలుగుంట : తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరమని అంగన్వాడీ కార్యకర్త ఎస్.రాజేశ్వరి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం ఎంకె.పట్నం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బయట పాలు బిడ్డకు శ్రేయస్కరం కాదన్నారు. కాబట్టి తల్లిదండ్రులు ఖచ్చితంగా తల్లిపాలే బిడ్డకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంకె.పట్నం మాజీ సర్పంచ్ గౌరీశంకర్, పాఠశాల హెచ్‌ఎం ఎం.సుశీల, హెల్పర్ ఎం.మల్లయ్యమ్మ, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శ్రేయస్కరం

నాతవరం : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని అంగన్వాడీ సూపర్‌వైజర్ విజయ్‌కుమారి అన్నారు. గురువారం మండల కేంద్రం నాతవరం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సత్యవతి, అప్పలనర్స, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పొగడ్తలతోనే పుణ్యకాలం గడిచిపోయింది

అన్ని నిర్మాణాలను వాడుకుంటూనే మరోవైపు అమరావతి నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని తెలియజేశారు. ప్రజా వేదిక తొలగింపు హేయమైన చర్య అని ఆయన అన్నారు. ప్రజా ధనంతో నిర్మించిన ప్రజావేదిక కూల్చివేతతో ప్రజల్లో అధికార పక్షంపట్ల ఆందోళన మొదలైందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే పెట్టుబడిదారులు రావాలని, ప్రభుత్వం చేస్తున్న హేయమైన చర్యలకు పలు కంపెనీల ప్రతినిధులు ఆంధ్రాకు రావడానికే భయపడుతున్నారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి గత ప్రభుత్వం పక్కా ప్రణాళికతో పనులు ప్రారంభించాయని, ఈ ప్రభుత్వం వచ్చాక పోలవరంపై నీలిమేఘాలు కమ్ముకున్నాయని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు పక్కా ప్రణాళికతో ఇసుక సరఫరా చేయడం జరిగిందని, జగన్ ప్రభుత్వంలో కొత్త పాలసీ పేరుతో ఇసుక రవాణాను ఆపేశారని, దీనిద్వారా భవన నిర్మాణ కార్మికులు రోడ్డునపడిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. జగన్ 60 రోజుల పాలనలో వివిధ శాఖల వారు అనేక అంశాలపట్ల నిరసనలు తెలియజేస్తున్నారని, నవరత్నాలు, పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమౌతున్నారని, ప్రజల నమ్మకాన్ని కోల్పోయారని ఆరోపించారు. మంత్రులు అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని, రానున్న రోజుల్లో ఒకబలమైన ప్రతిక్షంగా ప్రజలపక్షాన నిలబడి ప్రజాపోరాటాలు సాగిస్తున్నామని గణబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుని హెూదాలో చంద్రబాబు మాట్లాడుతుంటే చంద్రబాబు ప్రశ్నలకు సమాధానం చెప్పలేని సీఎం జగనే స్వయంగా మైకులు కట్ చేయించడం రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి అసెంబ్లీ సమావేశాల నిర్వహణలో చరిత్రకెక్కుతారన్నారు. నగరంలో నీటి సమస్య అధికంగా ఉందని, 2021 నాటికి రిజర్వాయర్లన్నీ పునరుద్ధరించాలని ప్రతిపాదన ఉంటే ఇంకా ప్రతిపాదనలపై స్పష్టత లేదని రామకృష్ణ బాబు దుయ్యబట్టారు. స్థానిక మంత్రికి అవగాహన రాహిత్యం వలన అభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. పేదవారికి పట్టెడన్నం పెట్టేందుకే అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే వాటిని మూయించివేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యంగా పంచ గ్రామాల భూ సమస్య పరిష్కరిస్తామన్న పాలకపలక్షం నేడు 229 జీవో ఇవ్వకుండా కాలయాపన సాగిస్తున్నారన్నారు. వీటిపై స్థానిక మంత్రికి ముఖ్యమంత్రితో మాట్లాడే శక్తిలేదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో ఆగనంపూడి టోల్‌గేట్ వలన ఇబ్బందులకు గురవుతున్న ప్రజలనుండి విజ్ఞప్తులను స్వీకరించి టోల్‌గేట్‌ను శాశ్వతంగా మూయించే విధంగా హైకోర్టుకు వెళ్లి టోల్‌గేట్లు మూయించామని ఆయన తెలియజేశారు. ప్రస్తుత అధికార పార్టీ మళ్లీ ఆ టోల్‌గేట్లను యధావిధిగా తెరిపించే విధంగా ప్రయత్నాలు చేశారని ఆయన ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ చొరవ తీసుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా టోల్‌గేట్‌ను మూయించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు బైరెడ్డి పోతన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్, కేసీఆర్ భేటీ

ప్రాంతానికి ఎలా తీసుకొస్తే వ్యయం తక్కువగా ఉంటుంది? నీరు సునాయాసంగా ఎలా చేరుతుందనే అంశంపై ఇద్దరు సీఎంలు సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఏపీ, తెలంగాణ మధ్య విభజన చట్టంలో కొన్ని సమస్యలకు సంబంధించిన అంశాలపైనా చర్చించారు.

ఇప్పటికే దీనిపై ఉన్నతాధికారులు కసరత్తు చేశారు. ఏ అంశానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయనే దానితో పాటు పరిష్కారం కోసం ఎలా ముందుకెళ్లాలనే దానిపైనా చర్చించినట్లు సమాచారం. దిల్లీలోని ఏపీ భవన్ ఆస్తుల పంపకం సహా విద్యుత్ బకాయిలు, 9, 10 షెడ్యూళ్లలోని సంస్థల విభజన తదితర అంశాలపైనా సీఎంల భేటీలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

ఈనెల 8న కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర విభజన అంశాలపై సమీక్ష సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ఈ సమావేశం నేపథ్యంలో సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై సీఎంలు చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే, ఇరు రాష్ట్రాల్లోని రాజకీయ పరిణామాలపైనా చర్చించినట్లు సమాచారం. సీఎంలతో పాటు ఈ సమావేశంలో తెలంగాణ నుంచి వినోద్, సంతోష్, ఏపీ నుంచి మిథున్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ షెడ్యూల్ విడుదల

గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. తెలంగాణలో తెరాస ఎమ్మెల్సీగా ఉన్న యాదవరెడ్డి పార్టీ ఫిరాయించారనే అంశంలో అనర్హత వేటు పడింది. ఈ నేపథ్యంలో ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈనెల 7న దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

## రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఖైదీలకు హెచ్ఐవీ!

సూపరింటెండెంట్ వివరించారు. అనారోగ్యంతో ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. వారిలో 8 మందికి హైచ్ఐవీ ఉన్నట్లు తేలిందని.. వారికి కూడా మందులు అందిస్తున్నట్లు చెప్పారు. హెచ్ఐవీ రోగులు కూడా అందరిలాగానే పనిచేసుకుంటున్నారని.. వైద్యులు సూచనల మేరకు వారికి మందులు, ఆహారం అందిస్తామన్నారు. న్యాయస్థానానికి ఇదే విషయం తెలియజేస్తామని చెప్పారు. జైలులోని పరిస్థితులు, ఖైదీలకు అందిస్తున్న మందుల వివరాలను సమర్పిస్తామని ఆయన వివరించారు.

## దిగి వచ్చిన పాకిస్థాన్

కమాండర్ కుల్‌భూషణ్ జాదవ్‌కు విధించిన మరణ శిక్షను ఐసీజే సస్పెండ్ చేసింది. ఆయనకు వియెన్నా ఒప్పందం ప్రకారం లభించిన హక్కులను కల్పించలేదని పాకిస్థాన్‌ను తప్పుబట్టింది. ఏ దేశంలోనైనా విదేశీయులు పట్టుబడితే వారి స్వదేశానికి చెందిన దౌత్యవేత్తలతో మాట్లాడే హక్కు వారి ఉందని ఈ ఒప్పందం చెప్తోంది. జాదవ్‌కు విధించిన శిక్షను, దోషిత్వ నిర్ధారణను పునఃపరిశీలించాలని పాకిస్థాన్‌కు తెలిపింది. వియెన్నా ఒప్పందం ప్రకారం జాదవ్‌కు భారత దేశ దౌత్యవర్గాలతో మాట్లాడే అవకాశం కల్పించడం లేదని, ఈ ఒప్పందాన్ని పాకిస్థాన్ తీవ్రంగా ఉల్లంఘిస్తోందని భారత ప్రభుత్వం చేసిన వాదనను ఐసీజే 15-1 తేడాతో ఆమోదించింది.

కుల్‌భూషణ్ జాదవ్ మాజీ భారత నావికా దళం కమాండర్. ఆయనను 2016 మార్చిలో బలూచిస్థాన్‌లో పాకిస్థాన్ అరెస్టు చేసింది. ఆయన ఓ గూఢచారిగా తమ దేశానికి వచ్చారని అసత్య ఆరోపణలు చేసింది.

ఐసీజే తీర్పు నేపథ్యంలో కుల్‌భూషణ్ జాదవ్‌కు భారత దేశ దౌత్యాధికారులతో మాట్లాడే హక్కును అమలు చేస్తామని పాకిస్థాన్ అంగీకరించింది. రెండు వారాల అనంతరం గురువారం దీనికి సంబంధించిన ప్రకటనను పాకిస్థాన్ విదేశీ వ్యవహారాల శాఖ విడుదల చేసింది.

ఐసీజే తీర్పు మేరకు కమాండర్ కుల్‌భూషణ్ జాదవ్‌కు దౌత్య సంబంధాలపై వియెన్నా ఒప్పందంలోని అధికరణ 36, పేరా 1(బి) ప్రకారం కల హక్కుల గురించి ఆయనకు తెలియజేశాం. బాధ్యతాయుతమైన దేశంగా, పాకిస్థాన్ చట్టాల ప్రకారం కమాండర్ కుల్‌భూషణ్ జాదవ్‌కు కన్సులర్ యాక్సెస్‌ను పాకిస్థాన్ మంజూరు చేస్తోంది. దీని కోసం నిబంధనలను తయారు చేస్తున్నాం అని పాకిస్థాన్ విదేశాంగ శాఖ జూలై 19న ప్రకటించిన సంగతి తెలిసిందే.

## స్పిల్‌వే లేకుంటే నీరు ఎలా మళ్లుతోంది?

మిగిలిన 30శాతం పూర్తి చేయకపోతే పోలవరం ఒక కలగానే మిగిలిపోతుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విటర్‌లో ఆయన పోస్ట్ చేశారు. వరద సమయంలో ప్రాజెక్టు కోసం పనిచేస్తున్న సంస్థలకు వెనక్కు వెళ్లిపోవాలి అంటూ నోటీసులు ఇచ్చారని.. దీన్ని బట్టే ప్రాజెక్ట్ నిర్మాణం పట్ల జగన్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి, దూరదృష్టి ఏపాటిదో అర్థం అవుతోందని ఎద్దేవా చేశారు. పోలవరం స్లూయిజ్ గేట్ల ద్వారా వరద నీటిని విడుదల చేసిన వీడియోను ట్విటర్‌లో ఆయన పోస్ట్ చేశారు.

## అన్నక్యాంటీన్ల మూసివేతపై బొత్స క్లారిటీ

ప్రచార ఆర్భాటంతో వీటిని ప్రారంభించిన గత ప్రభుత్వం.. వీటి నిర్మాణానికి సంబంధించిన కోట్లాది రూపాయల బిల్లులతో పాటు, నిర్వహణ ఖర్చులను కూడా చెల్లించలేదన్నారు. నిర్మాణాలకు సంబంధించి దాదాపు రూ.50 కోట్లు, వీటిలో పంపిణీ చేసిన ఆహారానికి సంబంధించి మరో రూ.40 కోట్లు పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు. ఒక్కపైసా కూడా ఇవ్వకుండా కోట్ల రూపాయల్లో అప్పు పెట్టి విపరీతంగా ప్రచారం చేసుకున్నారని దుయ్యబట్టారు. ఇన్ని తప్పులు తమపై ప్రతిపక్ష పార్టీ సభ్యులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

మొత్తం క్యాంటీన్లలో 68 మాత్రమే ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో ఉన్నాయని గుర్తించామన్నారు. ప్రజా ప్రయోజనాలతో పాటు, క్యాంటీన్లను వినియోగించే వారికి ఏవి అవసరమో, ఏ ప్రదేశాల్లో వీటి ఆవశ్యకత ఉందో అన్న వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేసి కొత్త పాలసీని తీసుకొచ్చి చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# విద్యలో నాణ్యత, నైతికత, విలువలకు ప్రాధాన్యం కల్పిస్తాం

## విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్



ఆంధ్రవిశ్వ కళాపరిషత్: ఏయూ విద్యారంగంలో నాణ్యత, నైతిక విలువలకు ప్రాధాన్యత కల్పిస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం ఉదయం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వర్సిటీ ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు. ముందుగా మంత్రి ఆదిమూలపు సురేష్‌ను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. తమ ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోందన్నారు. దీనిలో భాగంగానే విద్యకు 15.7 శాతం నిధులను బడ్జెట్‌లో కేటాయించామన్నారు. అందరికీ విద్యను చేరువ చేయడం తమ ప్రభుత్వ లక్ష్యంగా నిలుస్తోందన్నారు.

అందరికీ ఉన్నత విద్య చేరువ కావాల్సిన అవసరం ఉందన్నారు. మహానేత వై.ఎస్ రాజశేఖర రెడ్డి ఆలోచనతో ప్రవేశ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ రాష్ట్రంలో అట్టడుగు వర్గాలకు సైతం సాంకేతిక విద్య చేరువ చేసిందన్నారు. గతంలో ఆస్తులమ్మి చదివించాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఉండేదని, నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. పేదవారు సైతం తమకు నచ్చిన విద్యను అభ్యశించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. విద్యా రంగాన్ని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడం జరుగుతోందన్నారు. ప్రతిభే కొలమానంగా నియామకాలు జరుపుతామన్నారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తామన్నారు. విద్యను కార్పొరేటీకరణ చేయడానికి తాము వ్యతిరేకమన్నారు.

ఏయూకు అవసరమైన ఆర్థిక తోడ్పాటును పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందన్నారు. నాణ్యమైన విద్యను కార్యరూపంలో చూపుతామన్నారు.

కార్యక్రమంలో వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.రామ మోహన రావు, పేరి శ్రీనివాస రావు, టి.వినోద రావు, ఎస్.సుమిత్ర, ఎం.ప్రమీల దేవి, శివ ప్రసాద్, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వర్సిటీ తరపున మంత్రి ఆదిమూలపు సురేష్‌ను సత్కరించి, పుస్తకాలను బహూకరించారు.

# కన్‌స్ట్రక్షన్ మరియు డిమాలిషన్ డెబ్రిస్‌ను ఎప్పటికప్పుడు తొలగించండి

- మూడవ జోన్ 26వ వార్డులో పర్యటన
- తడి-పొడి చెత్త వేరుచేసి ఇవ్వండి
- నీరు నిల్వ లేకుండా చూడండి
- జ్వరబాధితులను పరామర్శించిన కమిషనర్
- పారిశుధ్య కార్మికులకు గ్లౌవుజ్, బూట్స్, ఏప్రాన్ తప్పనిసరి
- జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం: కనస్ట్రక్షన్ మరియు డిమాలిషన్ డెబ్రిస్‌ను, రోడ్లపై పోయకుండా తక్షణం తొలగించాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. మూడవ జోన్ 26వ వార్డు పూర్ణామార్కెట్, బాదిరెడ్డి సూర్యనారాయణ వీధి, దుర్గాలమ్మ గుడి వీధులలో గురువారం పర్యటించి పలు సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికులు కాలువల నుండి చెత్తను తొలగించడం, యుజిడి బ్లాకులను శుభ్రపరచడం పరిశీలించారు. ఈ సందర్భంగా బుట్లు, గ్లౌవుజ్‌లు, ఏప్రాన్‌లు లేకపోవడంతో వారిని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం రీత్యా సరఫరా చేస్తున్నామని, గ్లౌవుజ్‌లు, బుట్లు వాడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇన్‌స్పెక్షన్‌లో గ్లౌవుజ్‌లు, బూట్లు లేకుండా కార్మికులు విధులకు వస్తే సహించేది లేదని, హెచ్చరించారు.

మలేరియా బృందాల పనితీరు పరిశీలించి, హాజరు, అసెస్‌మెంట్‌ను తిలకించారు. జ్వరంతో ఉన్న మహిళను పరామర్శించి ఎన్ని రోజుల నుండి జ్వరం వస్తోంది, చికిత్స చేయించుకొన్నారా అని అడుగగా మలేరియా, డెంగ్యూ జ్వరం కాదని ఇతర అనారోగ్యం కారణంగా జ్వరం వస్తోందని తెలిపారు. అదేవీధిలో నాలుగేళ్ళ బాలుడు జ్వరంతో ఉన్నాడని తెలుపగా వెంటనే ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్ళి రక్త పరీక్ష చేయించాలని ఆశాలకు ఆదేశించారు. పర్యటనలో జోనల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇ.ఇ గణేష్‌కుమార్, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, ఏసిపి అమ్మాజీరావు, ఏపిడి నాగమణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామలరావు, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోటార్ వెహికల్ చట్ట సవరణ బిల్లు 2017ను రద్దు చేయాలి



విశాఖపట్నం: "ఎగ్రిగేటర్స్" పేరుతో పెద్ద పెద్ద స్వదేశీ విదేశీ సంస్థలకు రోడ్డు రవాణాను ధారదత్తం చేస్తున్నారని విశాఖ ఆటోరిక్షా కార్మికసంఘం ప్రధానకార్యదర్శి డి.అప్పలరాజు విమర్శించారు. గురువారం ఆర్టీసి కాంప్లెక్స్ గురజాడ అప్పారావు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ మోటార్ వెహికల్ చట్టం సవరణ బిల్లు-2017ను తేది 31-7-2019న రాజ్యసభలో ఆమోదించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా "ఎగ్రిగేటర్స్" పేరుతో పెద్ద పెద్ద స్వదేశీ విదేశీ సంస్థలకు రోడ్డు రవాణాను ధారదత్తం చేయడం దీని లక్ష్యమన్నారు. ఫలితంగా ఆటో, టాక్సీ, లారీలు నడుపుకునే ఒకటి రెండు వాహనాలున్న యజమాని డ్రైవర్లు ఉపాధి కోల్పోతారు. రవాణా రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది. రవాణా రంగాన్ని అభివృద్ధి చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడిచేస్తున్నాయి. కేసులు, జరిమానాలు తీవ్రతరం చేశాయి. కార్మికుల కష్టాలు, సంక్షేమం పట్టించుకోవడం లేదు. వాతావరణ కాలుష్యం అధికమై రోగాలు, మరణాలు పెరుగుతాయి. కావున ఈ బిల్లును తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమానికి వులవల బాజ్జిరావు, కె.సత్య నారాయణ, పి,రాము, కె.సత్తిబాబు, బొట్టా అప్పా రావు, కె.ఈశ్వరరావు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# దామా సుబ్బారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కె.కె.రాజు



*గాజువాక నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సి ఇ సి మెంబెర్ దామా సుబ్బారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తర నియోజవర్గ సమన్వయకర్త కె కె రాజు , సిటీ ప్రెసిడెంట్ వంశీకృష్ణ , కొయ్య ప్రసాదరెడ్డి . రొంగళి జగన్నాధం, సత్తి రామకృష్ణ రెడ్డి, పాల్గొన్నారు.*

# నిరుపేదలు పాలిట గొప్పవరం వైయస్ఆర్ పింఛన్

- పరవాడలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు వైయస్ అర్ పెన్సన్లు పంపిణీ
- ముఖ్య అతిధులుగా పైలా, చుక్క, సిరపురపు



పరవాడ : పరవాడ గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పాలవరపు హేమంత్ ,పోతల దాలెమ్మలకు రాష్ట ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మంజూరు కాబడిన వై.ఎస్.ఆర్ పెన్షన్ పథకం క్రింద ఒక్కొక్కరి కి రూ..10,000/-పొందారు. వీరికి గురువారము రాష్టవైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనివాసరావు,మండలపార్టిప్రెసిడెంట్ సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్క రామునాయుడు హజరై వీళ్ళు చేతులు మీదగా పంపిణీ చేశారు. అనంతరము అతిదులు మాట్లాడుతూ నిరుపేదలు పాలిట గొప్పవరము వైయస్ అర్ పెన్సన్ అనిఅన్నారు.పేదలుకు అండగావైసిపిఎల్లప్పుడుఅండగాఉంటుందనీ అన్నారు. రాష్ట అభివృద్ధి వైసిపితోనే సాధ్య పడుతుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో బండారు రామారావు, టి.వి అప్పారావు,రొంగలి అప్పారావు, బొద్దపు చిన్నారావు,పెదిశెట్టి శేఖర్, పైల నరేష్,పైడం నాయుడు,రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



అచ్యుతాపురం : వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని ఏ ఎన్ ఎంలు అన్నారు. గురువారం ఏ ఎన్ ఎం లను రెగ్యులర్ చేయాలని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్న బాబురాజు కు అచ్యుతాపురంలో వినతిపత్రం అందజేశారు.

# మానవత్వాన్ని చాటుకున్న గోపి

## అరుణజ్యోతికి గొర్లి గోపి చేయూత



పరవాడ : పరవాడ మండలంలో గొర్లివానిపాలెం పంచాయితీ చింతల గొర్లివానిపాలెం గ్రామంలో కుంద్రపు అరుణ జ్యోతి అర్ధికపరిస్తితి మరియు కంటి ఆపరేషన్ నిమిత్తం వైయస్ఆర్ సీపీ నాయకులు గొర్లి గోపాలక ృష్ణ తన వంతుగా 20000 వేల రూపాయలు అందజేసి ఆర్ధిక భరోసా కల్పించారు .ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గొర్లి ఎరుకు నాయుడు బీ వైస్ ప్రెసిడెంట్ గొర్లి రామారావు, గొర్లి శ్రీనివాస్ ,రెడ్డి మురళి ,చిప్పాడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటిన్లు తెరిపించకపోతే ఆందోళన

## ఎమ్మెల్సీ జగదీష్ హెచ్చరిక



అనకాపల్లి : ప్రభుత్వం మూసివేసిన అన్నా క్యాంటిన్లను వెంటనే తెరిపించాలని గురువారం రూరల్ జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్సి శాసన మండలి సభ్యులు బుద్ద నాగజగదీష్ డిమాండ్ స్దానిక తెలుగుదేశంపార్టీ పట్టణ కార్యాలయంలో గురువారం జరగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజులలోగా అన్నా క్యాంటిన్లు తెరవాలని డిమాండ్ చేసారు. లేకుంటే తెలుగుదేశంపార్టీ ఆందోళనకు దిగుతుందన్నారు. ముందుగు అనకాపల్లిలో మూతపడిన రెండు క్యాంటిన్ల ముందు దర్నాలు ప్రారంభిస్తామన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హమీలన్నీ అమలు చేయాలన్నారు. అలాగే ఇసుక కొరత వలన భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని వెంటనే ఇసుకను అందుబాటులోకి తీసుకు రావాలని డిమాండ్ చేసారు. ఆశ వర్కర్లకు పెంచిన జీతాలను వెంటనే చెల్లించాలన్నారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. అలాగే పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు డాక్టర్ కెకెవి నారాయణరావు, నూకాంబిక దేవస్దానం మాజీ చైర్మన్ కొణతాల వెంకటరావు, బిఎస్ఎంకే జోగినాయుడు, పలక సత్యనారాయణ, గుత్తా ప్రభాకరచౌదరి, కొణతాల రత్నకుమారి, ధనాల విష్ణుచౌదరి తదితరులు పాల్గొన్నారు.



**విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యక్రమం నందు విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు గణబాబు ఏర్పాటు చేసిన సమన్మయకర్తల మీటింగ్ నందు గణబాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం నీరుపేదలకు కడుపు నిండా అన్నం పెట్టే విధంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి వారికి 5 రూపాయలకే భోజనం పెడితే ఈ క్యాంటీన్లు మూసివేసిన జగన్ ప్రభుత్వం ఈ ప్రభుత్వ ఏర్పాటు చేసి 60 రోజు పుర్తి అయిన ఒక జీవో కూడా రిలీజ్ చేయలేని ఈ జగన్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి అని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లో వుంటూ సేవ చేస్తు ఉండాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నందు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**

**విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎన్ఏడి జంక్షన్ 4 వార్డుల (66,67,68,42) పార్టీ కార్యాలయంలో ఎస్‌సి, ఎస్‌టీ, బీసీల వారికి 50% రిజర్వేషన్ కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాల అభిషేకం చేసి అనంతరం ప్రజా సమస్యలుపై ఫిర్యాదులు స్వీకరిస్తున్న విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ విజయ ప్రసాద్ మళ్ళ**



# ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు



అనకాపల్లి : భారతీయ జనతాపార్టీ సభ్యత్వం ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకురాలు తోటా విజయలక్ష్మి అన్నారు. స్దానిక కార్యాలయంలో సభ్యత్వ నమోదులో ఆమె పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బిజేపీ అని చెప్పారు. భారతీయ జనతాపార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరంగా పని చేయడం వలన రెండవ సారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనేక సంక్షేమాలతో ప్రజల హృదయాలను ప్రధాని మోడీ గెలుచుకుంటున్నారని చెప్పారు. దేశ ఆర్దిక మంత్రి నిర్మాల సీతారామన్ అనేక విజయాలకు మూల కేంద్రంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 40 మంది సభ్యత్వాలు అందజేసారు. పార్టీ నాయకులు బోయిన చినఅప్పారావు, రాష్ట్ర మజ్దూర్‌సెల్ అలమండ శ్రీను, కిర్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


## ఈస్ట్ కోస్ట్ రైల్వే

### వేలం ప్రకటన

నెం.: WCG/WAT/Claims/Parcel-Misc./19, తేదీ. 26.07.2019

విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద పడియున్న సంబంధిత మరియు బట్వాడా కాని వస్తువులు వేలంనకు ప్రతిపాదించటమైనది. వివరములు క్రింది సూచించటమైనది.

| వ.నెం. | వేలం ప్రదేశం | వేలం తేదీ & సమయం | బయాన మొత్తం |
|---|---|---|---|
| 1. | పార్సిల్ ఆఫీసు, విశాఖపట్నం రైల్వే స్టేషన్ | 24.08.2019న 1030 గంటలు (శనివారం) | ₹ 500/- |

ప్రభుత్వ సెలవు దినములలో వేలం నిర్వహించబడదు.

బహిరంగ వేలంలో విక్రయించు వస్తువుల వివరములు ఛీఫ్ పార్సిల్ సూపర్ వైజర్, విశాఖపట్నం రైల్వే స్టేషన్ వారి వద్ద లభిస్తాయి. గెలుపొందిన బిడ్డరు బయాన వాపసు చేయబడుతుంది. లాట్ నెంబరు సూచిస్తూ బిడ్ మొత్తంలో 20%నకు సమానమైన మొత్తం బయానగా FA & CAO, ఈస్ట్ కోస్ట్ రైల్వే, భువనేశ్వర్ వారి పేర్న డిడి రూపంలో జతపరచి సీల్డు టెండర్లు కూడ దాఖలు చేయవచ్చును. గెలుపొందిన బిడ్డర్స్ బయాన బిడ్ మొత్తమునకు సర్దుబాటు చేయబడుతుంది. సీల్డు టెండర్లు స్టేషన్ డైరెక్టర్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, విశాఖపట్నం వారి చిరునామాకు ఆయా అంశమునను సరించి పంపాలి. పోస్టు ద్వారా పంపిన సీల్డు టెండర్లు అందకపోవుటకు, బట్వాడాలో జాప్యంనకు రైల్వే బాధ్యత వహించదు.

ఈ వేలం ప్రకటన వేలం వెబ్‌సైట్: www.eastcoastrail.indianrailways.gov.in నందు కూడ లభిస్తుంది.

ఎలాంటి కారణములు చూపకుండా వేలం రుద్దుచేయుటకు లేదా ఏ ఒక లేదా అన్ని సరకులు (సామగ్రి) ఉపసంహరించుటాకు రైల్వే హక్కు కలిగి ఉన్నది.

PR-263/K/19-20 | డివిజనల్ రైల్వే మేనేజర్ (కమర్షియల్), వాల్తేరు

# విజయభాను

## సంపాదకీయం

### విషతుల్యంగా ఆహారం..

మనిషి ఆరోగ్యం కోసం, మనుగడ కోసం ఆహారం తీసుకుంటాడు. ఆ తీసుకునే ఆహారమే విషతుల్యమైతే.. ఆరోగ్యమే కాదు, మనుగడకే ముప్పు ఏర్పడుతున్నది. పుష్టిగా ఎదుగటం కోసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం తీసుకుంటున్న ఆహార పదార్థాలే విషతుల్యమైతే ఆరోగ్యం అటకెక్కి, చావుకు దగ్గరవుతారు. సరిగ్గా ఇప్పుడు దేశంలో ఇదే జరుగుతున్నదని మిలీనియం సస్టైయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఫౌండేషన్ (ఎస్డీజీఎస్), థాట్ ఆర్బిటేజ్ అనే అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. భారత్‌లో ఆహారం, నీటి కాలుష్యంతో పడే ఆర్థిక భారం పేరుతో విడుదల చేసిన నివేదికలో మనం రోజూ తీసుకునే ఆహారం, తాగే నీరుతోనే ఎక్కువ రోగాలు వస్తున్నాయని తమ అధ్యయనంలో తేల్చిచెప్పాయి. గ్రామీణ ప్రాంతాలు మొదలు, నగరాల దాకా ప్రజల ఆహార అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగానే రోగాలు వస్తున్నాయని తెలుపటం గమనార్హం. మరోవైపు తాగునీరు హానికరమైన పదార్థాలతో కలుషితమైపోవటం కారణంగా మరింత ఎక్కువగా వ్యాధులు వస్తున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ కారణంగా ప్రజలు ఆరోగ్యం కోసం పెడుతున్న ఖర్చు నానాటికీ పెరిగిపోతున్నది. ఎస్డీజీఎస్ అధ్యయనం ప్రకారం కలుషిత ఆహారంతో వచ్చిన జబ్బులు నయం చేసుకోవటానికి 2016-17 సంవత్సరంలో సుమారు 33 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తేలింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2022 నాటికి 9.50 లక్షల కోట్ల రూపాయలు దవాఖానలకే పెట్టాల్సి వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామ గ్రామానికి రక్షిత మంచినీరు అందించే కార్యక్రమం ప్రజారోగ్యానికి ఎంతో ఊతమిచ్చేదే. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించటంతో పాటు ఆహారకల్తీని అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. వంటలకు ఉపయోగించే నూనెలతో పాటు, పసుపు, అల్లం. పప్పు, కారం, ఉప్పు లాంటి అత్యవసర పదార్థాల కల్తీని నిరోధించాలి. ప్రభుత్వ వ్యవస్థలు సమన్వయంతో కదిలి ఆహార కల్తీని అరికట్టాలి. మొత్తంగా చూస్తే మనిషి సాధిస్తున్న ఆధునికాభివృద్ధి మూలంగా మరింతగా సమస్య ల విష వలయంలో చిక్కుకుపోతున్నాడు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఆధునికాభివృద్ధి, జీవన విధానమే అంతులేని సమస్యలను తెచ్చిపెడుతున్నది. ఆహార పంటల దిగుబడి కోసం, కూరగాయలు,ఆకుకూరల పంటలను చీడపీడల నుంచి సంరక్షించుకునేందుకు రైతులు విచక్షణారహితంగా రసాయనాలను వినియోగిస్తున్నారు. ఈ క్రిమిసంహారక మందులు, రసాయన ఎరువులతో ఉత్పత్తి అవుతున్న ఆహార పదార్థాలన్నీ కలుషి తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరా ల్లో వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించినప్పుడు అంతర్గతంగా కూరగాయాల్లో, వాటిపైన కూడా ప్రమాదకరస్థాయిలో హానికరమైన రసాయనాల అవశేషాలున్నట్లు జాతీయ మొక్క ల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) తెలిపింది. మార్కెట్లో దొరుకుతున్న 15 రకాల కూరగాయలపై హానికరమైన రసాయనాలున్న ట్లు గుర్తించారు. ఇలాంటి విషతుల్యమైన ఆహార పదార్థాలను తీసుకోవటం వల్ల మనిషి ఆరోగ్యం పుంజుకునే బదులు మరింతగా కృషించిపోతున్నది. అనేకరకాల చర్మవ్యాధులు, శ్వాస సంబం ధ వ్యాధులతోపాటు ప్రాణాంతకమైన క్యాన్సర్ లాంటి రోగాలు పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి గ్రామాలతో పోలిస్తే నగరాల్లోనే తీవ్రంగా ఉంటున్నది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల కు సమీప ప్రాంతాల్లో కాలుష్య జలాలను పంటల సాగుకు వినియోగించటం కూడా ప్రధాన సమస్యగా మారుతున్నది. మరోవైపు ఆహారాన్ని ఉత్పత్తి చేసే సంస్థలు కనీస నిబంధనలు, పరిశుభ్రతను పాటించకపోవటం ప్రధాన సమస్యగా ఉంటున్నది. విశాలభారత దేశంలో గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తి సంస్థలు 39 వేల పైచిలుకు మాత్రమే ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అనధికారికంగా ఏ ప్రమాణాలు పాటించని ఆహారోత్పత్తి సంస్థలు 23 లక్షలకు పైచిలుకు ఉన్నాయి. మరోవైపు అక్రమ లాభార్జనకు కల్తీ ఆహార పదార్థాలను తయారుచేయటం పెద్దఎత్తున సాగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోంచే ఇవ్వాళ ప్రతి ముగ్గురిలో ఒకరు వ్యాధిగ్రస్తుడై ఉంటున్నాడు. దేశంలో ఇప్పటికీ రక్షిత మంచినీరుకు నోచుకోని ప్రజలు కోట్లాదిగా ఉన్నారు. దీనికితోడు భూగర్భ జలాల్లో ఫ్లోరిన్, ఆర్సెనిక్ లాంటివి మోతాదుకు మించి ఉండటం మూలంగా కూడా ప్రజలు రోగాలబారిన పడుతున్న స్థితి ఉన్నది.

## ప్రొఫెసర్ డా.శ్రీదేవి చేసిన సేవలు అభినందనీయం



సబ్బవరం : సబ్బవరం మండలంలోని గొటివాడ దరి ఉన్న దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ శ్రీదేవి 2014 సంవత్సరం జూలైలో న్యాయ విశ్వ విద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా చేరి ఇప్పటికి 5 సంవత్సరాలు ఆమె చేసిన సేవలు అభినందనీయమని విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య డాక్టర్ ఎస్.సూర్యప్రకాష్ పేర్కొన్నారు. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా పని చేసి ఉద్యోగ విరమణ చేస్తున్న డాక్టర్ శ్రీదేవి వర్సిటీలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయం ఉప కులపతి ఎస్. సూర్యప్రకాష్ మాట్లాడుతూ డి.ఎస్.ఎన్.ఏ.ఎల్.యుకు ఆమె ఎనలేని సేవలు అందించారన్నారు. ఆమె చేసిన సేవలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం విసి ఎస్. సూర్య ప్రకాష్, రిజిస్ట్రార్ ఎన్.వి మాణిక్యాలరావు, అధ్యాపకులు పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్ శ్రీదేవిని శాలువా కప్పి జ్ఞాపికను ఇచ్చి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

## కోటవీధిలో ఘనంగా మరిడిమాంబ అమ్మవారి పండుగ



అమ్మవారి ఆలయంకు ఊరేగింపుగా వెళుతున్న చోడవరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తదితరులు

చోడవరం : పట్టణంలోని కోటవీధి గ్రామ ప్రజల ఆరాధ్య దేవత మరిడిమాంబ అమ్మవారి పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. కోటవీది టీడీపీ నాయకులు తాజామాజీ వార్డు మెంబరు ముడుసు గోవింద, ఇందు ఆధ్వర్యంలో జరిగిన పండుగలో చోడవరం మాజీ శాసన సభ్యులు కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, షుగర్ ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ గూనూరు మళ్ళు నాయుడు, మాజీ ఎంపీపీ గూనూరు పెద బాబు, కోటవీధి మహిళలు భారీ ఊరేగింపుగా బయలు దేరి ముందుగా పోతురాజుకు విశేష పూజలు నిర్వహించి, అనంతరం మరిడి మాంబ అమ్మవారి ఆలయంకు చేరుకుని అమ్మవారికి పసుపు, కుంకుమ, దూప దీప నైవేధ్యాలతో ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్య క్రమంలో టీడీపీ నాయకులు మాది రెడ్డి జోగినాయుడు,బొబ్బిలి ఈశ్వరరావు, కామిరెడ్డి అప్పల నాయుడు, ప్రకాష్, కృష్ణ, శ్రీనివాస్, యడ్ల తాతాజీ,బండి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆదరణ పనిముట్లు అందేలా చూడాలి

### చోడవరం కార్పెంటర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు - పట్నాల బ్రహ్మానందం



సమావేశంలో మాట్లాడుతున్న కార్పెంటర్ల సంఘం అధ్యక్షులు పట్నాల బ్రహ్మానందం

చోడవరం : కార్పెంటర్‌లకు అందాల్సిన ఆదరణ పని ముట్లను అందే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని చోడవరం కామాక్షమ్మ కార్పెంటర్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్నాల బ్రహ్మానందం అన్నారు. పట్టణంలోని చీడికాడ రోడ్డులో గల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ మండపంలో పట్టణ కార్పెంటర్‌లతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం ద్వారా చేతి పనిముట్లు అందచేస్తామని 32 మంది సభ్యులచే ఒక్కొక్కరి వద్ద మూడు వేలు చొప్పున డి.డి.లు కట్టడం జరిగిందన్నారు. అనంతరం డి.డి.లు కట్టిన వారిలో నలుగురుకు పనిముట్లు అందాయని, మిగిలిన 28 మంది పరిస్థితి ఏమిటో అర్థం కావడంలేదని వాపోయారు. గత ప్రభుత్వం ఆదరణ పథకం ద్వారా వృత్తి పనిముట్లు అందచేస్తామనడంతో అప్పులు చేసి మరీ డబ్బులు కట్టడం జరిగిందని, ఎన్నికలు అనంతరం ప్రభుత్వం మారడంతో ఆదరణ పనిముట్లు అందుతాయో, లేదోనని అయోమయంగా ఉందన్నారు. అధికారుల వద్దకు వెళ్ళినా దీనిపై స్పష్టమైన సమాధానం లేదన్నారు. వృత్తిపనులు చేసుకుంటూ రోజూవారి కూలీగా జీవనం పొందుతున్న తాము ఎంతో ఆశపడి పనిముట్లు వస్తాయని, అప్పు చేసి డి.డి.లు తీశామని, ప్రభుత్వం మారడం, వీటిపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో ఆయోమయంలో ఉన్నామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని డి.డి,లు తీసిన కార్పెంటర్లందరికీ వృత్తి పనిముట్లు అందేలా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘ శెక్రటరీ గొంగళిగుత్తి ప్రసాద్, జాయంట్ శెక్రటరీ గనివాడ శ్రీనివాసరావు, ఖేషియర్ కేశినిగుత్తి కృష్ణ, పట్నాల జగదీష్, పట్టణంలోని కార్పెంటర్‌లు పాల్గొన్నారు.

## మానవత్వాన్నిచాటుకున్న గోపి

### అరుణ జ్యోతికిగోర్లి గోపిచేయూత



పరవాడ:పరవాడ మండలంలో గొర్లివానిపాలెం పంచాయితీ చింతల గొర్లివానిపాలెం గ్రామంలో కుంద్రపు అరుణ జ్యోతి అర్థికపరిస్తితి మరియు కంటి ఆపరేషన్ నిమిత్తం వైయస్ఆర్ సీపీ నాయకులు గొర్లి గోపాలకృష్ణ తన వంతుగా 20000 వేల రూపాయలు అందజేసి ఆర్థిక భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గొర్లి ఎరుకు నాయుడు ; వైస్ ప్రెసిడెంట్ గొర్లి రామారావు , గొర్లి శ్రీనివాస్ ,రెడ్డి మురళి ,చిప్పాడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రకు చేయూతనందించండి

### ప్రత్యేక ప్యాకేజి నిధులు విడుదల చేయించండి

### గవర్నర్ కు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం వినతి



విశాఖపట్నం : రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలుగా గుర్తింపు పొందిన ఉత్తరాంధ్రకు అవసరమైన చేయూతను అందించే విధంగా కేంద్రం చర్యలు చేపట్టాలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యవర్గం కోరింది. గురువారం ఇక్కడ ప్రభుత్వ అతిథి గృహంలో ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో కార్యవర్గం ప్రతినిధులు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఉత్తరాంధ్ర వెనుకబాటుతనంపై కార్యవర్గం గవర్నర్‌కు వినతి పత్రం సమర్పించింది. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు రాష్ట్రంలో రాయలసీమలోని మరికొన్ని జిల్లాల అభివృద్ధికి గతంలో కేంద్రం రూ. 23,500 కోట్లు ప్రకటించిందన్నారు. అయితే అ తరువాత నిధులు విడుదల మాత్రం జరగలేదని గవర్నర్‌కు అందచేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. తరచు ఉత్తరాంధ్రలో విపత్తులు సంభవించడం, అనేక తుఫాన్‌లు ఇక్కడే తీరం దాటడంతో నిరంతరం అయా జిల్లాలు ప్రకృతి విధ్వంసానికి గురవుతున్నట్టు తెలియచేశారు. అంతే కాకుండా ఉద్దాన కిడ్నీ బాధితుల సమస్యలు , ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ప్రజలు నిరంతరం ఇక్కడ కరవుతో అల్లాడుతున్నారని గవర్నర్‌కు వివరించారు. తక్షణమే ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి క్రింద కేంద్రం గతంలో ప్రకటించిన విధంగా నిధులు విడుదల చేయాలని వినతిలో కోరారు. వీజేఎఫ్ కార్యదర్శి ఎస్ దుర్గారావు, ఉపాధ్యక్షుడు ఆర్ నాగరాజ్ పట్నాయక్, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్‌లు జిల్లా అభివృద్ధికి సంబంధించిన అంశాలను, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గవర్నర్‌కు విపులంగా వివరించారు.

అనంతరం గవర్నర్‌ను సాదరంగా సత్కరించి సింహాద్రినాధుని చిత్రపటాన్ని , చందన ప్రసాదాన్ని అందచేశారు. సింహాచలం ఆలయం గొప్పతనం, చందనం యొక్క విశిష్టతను గవర్నర్‌కు వీజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు తెలియచేశారు. కార్యక్రమంలో కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




అచ్యుతాపురం : ఇసుకను అందజేసి భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు .గురవారం మండలంలో పూడిమడక , హరిపాలెం ,అచ్యుతాపురం గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులతో సిఐటియు ఆధ్వర్యంలో సమావేశాలు ఎర్పాటు చేశారు .ఈ సందర్బంగా సిఐటియు నాయుకులు రొంగలి రాము , కూండ్రపు సోమునాయుడు మాట్లాడుతూ రోజు వారి కూలి పనులు చేసుకొనే భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలన్నారు . 60 ఏళ్ళు నిండిన కార్మికులకు పింఛన్ ఇవ్వాలన్నారు . ఈఎస్ఐ , పిఎఫ్ , పింఛన్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు కర్రి అప్పలరాజు ,అంగ రాజు , సూరిబాబు తదితరులు పాల్గొన్నారు .

## 3న న్యూ ఇండియా ఎస్యూరెన్స్ కంపెనీ వందేళ్ళ సంబరాలు



విశాఖపట్నం : దీ న్యూ ఇండియా ఏషురెన్స్ కంపెనీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 3న సాయంత్రం సిరిపురం వీఎంఆర్డీఏ చిత్రాన్స్ ధియే టర్లో శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ సి, జీ. ప్రసాద్ అన్నారు. గురువారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా తమ ఇన్సూరెన్స్ సంస్థను ప్రైవేటు రంగంలో ప్రముఖ పారిశ్రామికవేత్త టాటా 1919లో భీ ఉత్సవాలు ఈనెల మూడో తేదీన నిర్వహిస్తున్నట్లు స్థాపించారని తెలియజేశారు. సాధారణ బీమా కంపెనీ తెలిపారు. తమ ఇన్సూరెన్స్ సంస్థ 580 కోట్లతో గా ప్రస్తుతం 14 శాతం మార్కెట్ వాటాను పొంది ఉంద లాభాల్లో ఉందని తెలిపారు. 213 రేట్ ను కలిగి ఉంద నీ తెలిపారు. దేశంలో మొదటిసారిగా విమానయాన న్నారు. 30 మిలియన్ల పాలసీదారులకు సేవలందిస్తుంది ఇన్సూరెన్స్ చేయించిన సంస్థగా గుర్తింపు పొందిందన్నా న్నారు. 28,017 కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ బిజినెస్ విదేశాల్లో 28 శాఖలు, ఉప తమ ఇన్సూరెన్స్ సంస్థ ఆర్థికంగా బలంగా ఉండడంతో శాఖలు, అనుబంధ సంస్థలు పని చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావే 23 నాటికి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శతా శంలో ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ ఎం సగుజరావు పాల్గొన్నారు.

## రంగసాయి నాటక సంఘం 9వ వార్షికోత్సవ వేడుకలు



విశాఖపట్నం : ఆలోచింపజేసిన 'రక్త సంబంధాలు' నాటకం గురువారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియం నందు రంగసాయి నాటకసంఘం 9వ వార్షికోత్సవ వేడుకలు వునంగా నిర్వహించుకుంది. ఈ సందర్భంగా కళాంజలి హైదరాబాద్ వారిచే రక్త సంబంధాలు సందేశాత్మక నాటకం ప్రదర్శన జరిగింది. విశాఖ ప్రజలను, నాటకాభిమానులను ఆద్యంతం అలంరించింది, ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమం రథసారథులుగా సంస్థ వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి, సీనియర్ జర్నలిస్ట్ ఎన్.ఎస్.ఆర్., రంగస్థల సినీనటులు సముద్రం వెంకటేష్, ఎం.వి.సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. నాటక సారాంశం : భారతీయ కుటుంబ వ్యవస్థకి ప్రపంచంలోనే గొప్ప పేరుంది. కానీ ప్రపంచీకరణ ప్రభావంతో భారతీయ కుటుంబ వ్యవస్థ బీటలు వారుతోంది. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు మన వ్యవస్థలో ప్రధాన భాగం ఇప్పుడు వ్యక్తి కుటుంబాలు వచ్చేసాయి. కుటుంబంలోని వ్యక్తికీ వ్యక్తికీ మధ్య స్వార్థం పెరిగింది. మనిషికీ మనసుకూ మధ్య దూరం పెరిగింది. ఉమ్మడి కుటుంబం నించి త్వరపడి వేరుపడిపోతున్నారు. మనం పుట్టింది మట్టిలో.. మనం తినే తిండి పుట్టింది మట్టిలో.. మనం వుండే ఇల్లు కట్టంది మట్టిలో.. మనం ఛస్తే కలిపేదీ ఆ మట్టిలోనే. అలాంటి మట్టిని నమ్ముకోక, అమ్ముకుని బతుకు తెరువు కోసం సంచారజాతుల్లా వలస పోతున్నారు. ఆ ద్యోగాల కోసం రక్త సంబంధాలు వదులుకొని దేశవిదేశాల్లో స్థిరపడుతున్నారు. శుభకార్యాలకో, అశుభకార్యాలకో కూడా కలుసుకోలేకపోతున్నారు. ఎవరికెవరు ఏమవుతారో తెలుసుకోలేకపోతున్నారు. వయస్సు వేడిలో పిల్లలు శారీరక సుఖాలకు ఎగుబడుతున్నారు. వాళ్ల సరసాలకు వరసలేకుండా పోతున్నాయి. కాలాలు మారినా మూలాలు మారవు బంధాలు అనుబంధాలు రక్తసంబంధాలు యివి భారతీయ అమృతఫలాలు. అవికాదని విదేశీ వ్యామోహంలో పడి కొట్టుకుపోతే మన పవిత్ర రక్తసంబంధాలు అక్రమ రక్త సంబంధాలవుతాయి. ఏ దేశమేగినా ఎందుకాలిడినా మన మూలాలు మర్చిపోవద్దు. మన సంస్కృతీ సంప్రదాయాల్ని విడిచి పెట్టొద్దు అని చెప్పే కుటుంబ కథా నాటకం 'రక్త సంబంధాలు'. ఈ నాటకంలో నటీనటులు : కొల్లా రాధాకృష్ణ, ఎం.డి.జమ, భుజంగరావు, శ్రీనివాస్, మంజునాధ్, కార్తీక్, బి.శివరామకృష్ణ, వెంకట్, శ్రీజ సాదినేని సాంకేతిక సహకారం : సంగీతం - సురభి నాగరాజు; సెట్ - శ్రీనివాస్, లైటింగ్- వెంకటరావు రచన: కంచర్ల సూర్యప్రకాశరావు; దర్శకత్వం: కొల్లా రాధాకృష్ణ

ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినవారు : జగన్రావు, వర్రె నంచారయ్య, నవరస మూర్తి, రవిబ్రహ్మ, సురేంద్ర, ఆర్టిస్ట్ అడ్డా వినోద్, శివజ్యోతి, హేమ, డా వి.త్రినాధరావు, చినబాబు, కళాభారతి రమేష్, కృష్ణ, రామకృష్ణ







కనక దుర్గాదేవి ఆలయంలో
# నేడు లక్ష కుంకుమార్చన

చోడవరం : పట్టణంలోని పాతబస్టాండ్ ఆవరణలోని కనక దుర్గాదేవి ఆలయంలో శ్రావణమాసం శుద్ధ పాడ్యమి మొదటి శుక్ర వారం సందర్భంగా లక్ష కుంకుమపూజ నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి.శివకుమార్ శర్మ తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే పూజలో పాల్గొనే భక్తులు 30 రూపాయలు చెల్లించి వారి గోత్రనామాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# పరిశుభ్రత బాధ్యత కార్మికునిదే
## ఇన్‌ఛార్జి దొరబాబు

పెద్దాపురం : పట్టణ పరిశుభ్రత బాధ్యత మున్సిపల్ పారిశుధ్య కార్మికునిదేనని, వైయస్ఆర్‌సీపీ, పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డి నేటర్ దవులూరి దొరబాబు అన్నారు. పట్టణ పారిశుధ్య కార్మికులు దొరబాబుని, ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, పట్టణంలో పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజల ఆరోగ్యం పరిరక్షించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది దొర బాబుని కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ రత్నప్రశాంతి, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి
## డిఎంహెచ్‌వో డా.సత్యసుశీల

పెద్దాపురం : ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు జిల్లా, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సత్యసుశీల తెలిపారు. బుధవారం ఆమె కాండ్రకోటలో పర్యటించి, ఇటీవల డెంగ్యూ జ్వరాలు ప్రభలడంతో వారిని కలిసి బాధితులు వివరాలు తెలుసు కున్నారు. బాధితులకు అందుతున్న వైద్యశాలపై పిహెచ్‌సి పరిశీ లించి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉంచామని, ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇచ్చామని, వైద్యులు దీనిని గమనించి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డా.సత్యసుశీల కోరారు. ఈ కార్య క్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



అనంతగిరి : మండలం లోని కొండిబ పంచాయితీ నడిమి వలస గ్రామంలో గల మండలపరిషత్ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు అభిశంకరరాయ్ (లైన్స్ క్లబ్ ఆఫ్ మద్రాస్ టెర్లింగ్ ఎవరేషన్) లైన్ మంత్రి జగన్నాథరావు (316ఎ డిస్టిక్ట్ గ్లోబల్ సర్వీస్ ఏక్టవిటీ కోఆర్డినేటర్ వారి సహకారంతో పంపిణీ చేయడం జరిగింది,అలాగే స్వర్గీయ మల్లంపాటి వెంకట రామకృష్ణయ్య (పచ్చలతాడిపట్టు మాజీ సర్పంచ్ పొన్నూరు మండలం గుంటూరు జిల్లా) వారి జ్ఞాపకార్థం ఎర్రగుంట్ల నాగేశ్వరరావు బీరువాను పాఠశాలకు బహుకరించడంజరిగినది ఈకార్యక్రమంలో గ్రామ స్తులు పిల్లల తల్లిదండ్రులు మద్యాహ్న బోజనపథకం నిర్వాహ కురాలు రత్నమ్మ పాల్గొన్నారు,

# ఎస్సీ విద్యార్థులకు ఆర్థిక సహాయం

యానాం : సెన్‌టాక్ ద్వారా ప్రభుత్వ కోటాలో సీటు పొందిన మెడికల్ కళాశాలల్లో చేరిన ఎస్సీ విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణ సామి తెలిపారు. ప్రైవేట్ సెల్ఫ్ ఫైనాన్సింగ్ ద్వారా మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులలో చేరిన ఎస్సీ ఎంబిబియస్, బీడీఎస్ విద్యార్థులు 84 మందికి 1.39 కోట్లు మొత్తం పుదు చ్చేరిలో ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖమంత్రి వి.కందసామి, ఆరోగ్యశాఖ మంత్రి కృష్ణారావు, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**In the Honourable Court of the Principal Senior Civil Judge at Gajuwaka**
**SOP 2/2019**

**Between :**
**Talagana Mounika**
**Talagana Anuradha**
**Talagana Santamma ...Petitioners**
**And:**
**- Nil- ...Respondents**

**NOTICE**

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది, యిందు పై పిటిషనర్లు పై కోర్టులో పై నెంబరు పిటిషన్ దాఖలు చేస్తూ, చనిపోయిన శ్రీ తలగాన హనుమంతరావుకి వారసులు అయి వుండి,యిందు 1వ పిటిషనర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగము పొందు నిమిత్తం సక్సెషన్ సర్టిఫికెట్ జారీ చేయమని కోరియున్నందున ఈ విషయమై ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది 21-08-2019న ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై తెలియజేయగలరు.

**SALADI VENKATA RAMANA**
**Advocate**
**Visakhapatnam.**
**Cell No: 7702716332**


# నారాయణ పాఠశాల విద్యార్థుల 'గోగ్రీన్' ర్యాలీ



యానాం : పచ్చదనం పెంచి భూమిని కాపాడుకుందామంటూ స్థానిక నారాయణ పాఠశాల విద్యార్థులు 'గోగ్రీన్' ర్యాలీ నిర్వహిం చారు. ప్రకృతి పరిరక్షణపై అవగాహన కలిగించే విధంగా విద్యా ర్థులు ర్యాలీ స్థానిక నారాయణ పాఠశాల నుండి ప్రారంభమై హైస్కూల్ రోడ్డు, విష్ణాలయం వీధి మీదుగా చిన్నా సెంటర్, స్టేట్ బ్యాంకు మార్గంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీన్ మూర్తి, ప్రధానోపాధ్యాయులు యం.సురేష్, ఎజిఎం లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యాయులు, సాఫ్ట్ స్కిల్స్-ఆల్ఫా నిస్సి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




**హిమా, సాయి పూజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ గవర్నమెంట్ హాస్పిటల్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న హాస్పిటల్ సూపరెంటెంట్, సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, హిమా గౌరవ అధ్యక్షులు వానపల్లి రవికుమార్, ఉమారాణి, ఆర్‌టిడి డిఎస్పీ ప్రేమ్‌బాబు, హిమా సంస్థ వ్యవస్థాపకుడు దాస్, రెడ్డి, శ్రీనివాస్, సంస్థ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.**

# ప్రధాన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

యానాం : నేర ప్రవృత్తి పెరుగుతున్న వరుస దొంగతనాలు నిర్మూలనకు ప్రభుత్వం ప్రధాన కూడలిలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రాంతాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పట్టణంలో మోటారు వాహనాలు చోరీకి గురవుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగ పడతాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నా వాటి నివారణఖు చర్యలు తీసుకోకపోవడం వల్ల మత్తుకు యువత బానిసలుగా మారుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల గొల్లపాలెం పోలీసులు యానాంకు చెందిన ఏడుగురు నిందితులను, మోటార్ దొంగతనం కేసులో పట్టుకున్నారు. అలాగే మరోసారి ఇద్దరు మోటార్ దొంగలను అరెస్టు చేశారు. అయితే వారి వద్ద గంజాయి ప్యాకెట్లు దొరికాయని, అది ఎక్కడవి అని ఎస్ఐ అడిగితే మాకు యానాంలో దొరుకుతాయని నిందితులు చెప్పారని ఎస్ఐ వాపోయారు. బిక్షగాళ్ళు, స్వాములు వద్ద కూడా వుంటు న్నాయని నిందితులు తెలిపారని సమాచారం. ఒక గ్రామంలో వీటిని అమ్మకాలు చేస్తున్నట్లు బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రదాని కూడలిలతో పాటు, స్కూల్స్, మద్యం అమ్మకాలు జరుగుతున్న గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా పోలీసు, రెవెన్యూ శాఖాధికారులు పర్య వేక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి శివ రాజ్‌మీనా, ఎస్పీ రచన్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ జి.గౌరీ సరోజలు తక్షణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# అభ్యర్థుల జాబితా విడుదల

యానాం : నీట్ పరీక్షతో ప్రమేయం లేని పలు కోర్సులలో సెంట్ర లైజ్డ్ కమిటీ ద్వారా ప్రభుత్వ కోటా సీట్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేసినట్లు సెన్‌టాక్ కో ఆర్డినేటర్ పిటి రుద్రగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బిటెక్, బిఎస్సీ, అగ్రికల్చర్, హార్టీకల్చర్, బయాలజీ అథారిత కోర్సులు, బీ ఫార్మశీ, బిఎఎల్ఎల్‌బీ, ఆర్ట్స్, కామర్స్ కోర్సులలో ప్రవేశానికి కేటగిరీల వారీగా మార్కుల ఆధారంగా ఎంపిక జాబితా వెబ్‌సైట్‌లో పొందు పరచామన్నారు. విద్యార్థులలో ఇంటర్ చదివి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మార్కుల్ని సరాసరి చేసి మెరిట్ జాబితాను రూపొందిం చామన్నారు. సెన్‌టాక్ పుదుచ్చేరి ఇన్ వెబ్‌సైట్‌లో వివరాలను పరిశీలించుకోవచ్చున్నారు.

## ఎమ్మెల్యే అధీప్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
**నాయకులకు, కార్యకర్తలకు పైలా పిలుపు**



పరవాడ : పరవాడ ఎం.డి.ఓ ఆఫీసులో మధ్యాహ్నం 2 గంటలకు నూతనంగా ఎంపిక కాబడిన గ్రామ వాలంటీర్లు సమా వేశానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ హాజరుఅవుతున్నారనీ వైసిపి రాష్టసెంట్రల్ ఎగ్జి క్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసురావు తెలిపారు. కావున మండలంలో గల వైసీపీ నాయకులు, కార్య కర్తలు, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఎన్‌సిపిసిఆర్ సభ్యుని దృష్టికి బాలల సమస్యలు



విశాఖపట్నం : జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌లు సంయుక్తంగా గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న జాతీయ బాలల హక్కుల కమిషన్ సభ్యుడు ఆర్‌జి.ఆనంద్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ జి.హైమావతి, రాష్ట్ర కమిషన్ సభ్యులు కేసలి అప్పారావు, పి.పద్మలత, వి.గాంధీబాబు, వి.కృష్ణకుమార్, పి.ఎస్.ఎస్.వి.ప్రసాద్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్.శివశంకర్‌లను, ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు శీతారాం నేతృత్వంలోని ఫోరం జిల్లా న్యూకియాట్రి విభాగం అధ్యక్షుడు డాక్టర్ బి.రమేష్‌బాబు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బి.శకుంతల, జిల్లా మహిళా కోకన్వీనర్ జి.సత్యవతి, జి.వి.కుమార్, పి.శేఖర్ తదితర సభ్యులు కలిసి విశాఖ జిల్లాలో బాలలు ఎదుర్కొంటున్న 12 ప్రధాన సమస్యలపై లేఖలను అదించారు.

ఈ లేఖలను పరిశీలించిన కేంద్రబాలల హక్కుల కమిషన్ సభ్యుడు ఆర్.జి.ఆనంద్, విటమిన్ డి పిల్లల్లో అధికశాతం వస్తున్న విషయంపై వైద్య, ఆరోగ్యశాఖాధికారులతోను జిల్లా విద్యాశాఖా ధికారులతోను చర్చించి ఈ లోపాన్ని అధిగమించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్ళాలన్నారు.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఆధ్వర్యంలోని కైలాసపురం ఎలిమెంటరీ స్కూల్ అడ్మిషన్ల నిలిపివేత ప్రక్రియ, జిల్లా నూత నంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు టాస్క్‌ఫోర్సు సభ్యుల నియామకం, ప్లే స్కూళ్ళ నిర్వహణకు ఏ శాఖ అనుమతి మంజూరు చేయాలన్న దానిపై ఓ స్పష్టతతో, అనుమతులు జారీ చేయాలని, విద్యార్థులకు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పుస్తకాల బరువు మోత తగ్గేలా విద్యా శాఖాధికారులు చర్యలు చేపట్టాలనే అంశంతో పాటు మరిన్ని కీలక బాలల హక్కుల సంరక్షణ సంక్షేమ కార్యక్రమాలపై లేఖలో వివరించగా సానుకూల ఉత్తర్వులు వెలువడతాయనే నమ్మకంతో తమ ఫోరం ఉందని డాక్టర్ గొండు శీతారాం, డాక్టర్ బి.రమేష్ బాబులు తెలిపారు.

# మొగలిపురం గ్రామంలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



సబ్బవరం : మండలంలోని మొగలిపురం గ్రామంలోని ఆటో స్టాండ్ వద్ద ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నివారణ సంస్థ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం వారి ఆదేశాల మేరకు గురువారం ఆటో డ్రైవర్లకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ జి.కృష్ణ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా లింక్ వర్కర్ జి.కృష్ణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ హెచ్‌ఐవి ఎయిడ్స్ మరియు ఎస్‌టిఐ సుఖ వ్యాధులు మరియు టిబి (క్షయ) వ్యాధులపై అవ గాహన ఉండాలన్నారు. ఈ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తు లకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా టెస్టులు చేస్తా రని అన్నారు. అందరూ సద్వి నియోగం చేసు కోమని కోరారు. ఎయిడ్స్ వ్యాధి రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం ప్రతీ ఒక్కరికీ కరపత్రాలు పంచిపెట్టారు. ఈ కార్య క్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి మండల కేంద్రంలో తల్లి పాలు వారోత్సవాలు




అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రములో తల్లి పాలు వారోత్సవాలు కార్యక్రమాన్ని సుజనా స్వ చ్ఛందసంస్థ ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో గురువారం అనంతగిరి వైద్యాధికారి డాక్టర్ సూర్య మరియు సృజన స్వచ్ఛంద సంస్థ మాన్సి మండల కో ఆర్డినేటర్ ఎస్ సంపత్ కుమార్ క్లస్టర్ కోఆర్డినేటర్ కె.అప్పల కొండ, అంగన్వాడి సూపర్వైజర్ ఆశా వర్కర్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సూర్య మాట్లాడుతూ తల్లిపాలు ప్రాముఖ్యత గురించి మాట్లాడడం జరిగింది, వైద్యా దికారి సంధ్యా రాణి మాట్లాడుతూ తల్లి పాలు ప్రాముఖ్యత గురించి గర్భవతులు, బాలింతలు తీసుకో వాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు, మరియు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి నిధి సంపత్ కుమార్ మాట్లాడుతూ ముర్రి పాలు మరియు తల్లి పాలు ఆరు నెలలు బిడ్డలకు తప్పకుండా ఇవ్వా లని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐం డిఎస్, సూపర్ వైజర్, వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి, సృజన స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డి నేటర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# అందివచ్చిన కొడుకు తిరిగిరాని లోకాలకు...

**- తనయుని స్ఫూర్తితో తండ్రి సేవా కార్యక్రమాలు**
**- సొంత ఊరులో ప్రతి ఏడాది మెడికల్ క్యాంపు, సేవా కార్యక్రమాలు నిర్వహణ**
**- నలుగురికి స్ఫూర్తిగా నిలచి మన్ననలు పొందుతున్న రిటైర్డు ఆర్మీ ఉద్యోగి**




కాళ్ల పవిత్రన్‌కు నివాళులర్పిస్తున్న వైద్య సిబ్బంది, కుటుంబ సభ్యులు

చోడవరం : మండలంలోని గజపతి నగరం గ్రామానికి చెందిన రిటైర్డు ఆర్మీ ఉద్యోగి కాళ్ళ క్రిష్ణ తనకు తోచిన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు పలువురు మన్ననలు అందుకుంటున్నాడు. 1990లో ఆర్మీలో మెడికల్ కార్ప్‌గా విధులు నిర్వహిస్తూ కార్గిల్ యుద్ధసమయంలో విధులు నిర్వహించి, 2007లో ఉద్యోగ విరమణ పొందాడు. అనంతరం ఉద్యోగ రీత్యా శ్రీ హరిపురంలో భార్య పార్వతి, కుమారులు పవిత్రన్, ఆదర్స్‌తో కలసి ఉండేవారు. తండ్రి క్రిష్ణ స్ఫూర్తితో అతని పెద్ద కుమారుడు పవిత్రన్ తన స్నేహితులతో కలసి శ్రీ హరిపురంలో స్ట్రీట్ వెబ్ సైట్ ద్వారాలు పేదలకు సేవాకార్యక్రమాలు నిర్వహించేవాడు. అయితే గత ఏడాది పవిత్రన్ అనారోగ్యంతో చనిపోవడంతో కుటుంబంలో తీవ్ర విషాదం అలముకుంది. నలుగురికి సేవచేసే తన కుమారుడు తమ మధ్య లేకపోయినా, అతని ఆశయాలు బ్రతికించు కునేందుకు తనయునిబాటనే తండ్రి ఎంచుకున్నాడు. అనుకున్నదే తడువుగా తన కుమారుడు పవిత్రన్ పేరుతో ప్రతి ఏడాది తన సొంతవూరు గజపతినగరంలో పేదలకు వైద్యసేవలు అందిస్తూ, ఉచితంగా మందులు పంపిణీ చేస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తూ మన్ననలు అందుకుంటున్నాడు.గురువారం పవిత్రన్ ప్రధమ వర్థంతి సందర్భంగా విశాఖ కేర్ ఆసుపత్రి, నాయుడుతోట శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు.కంటి వైద్య శిబిరంలో డాక్టర్ హరిచందన సిబ్బంది పాల్గొని206 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, 43 మంది చికిత్స అవసరం ఉన్నవారిని గుర్తించారు. అలాగే కేర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ నాగేంద్ర ప్రసాద్, జనరల్ ఫిజీషియన్ ప్రియ, కో ఆర్డినేటర్ రవి సిబ్బంది పాల్గొని 140 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అంతకు ముందు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు గోపాలాఛారీ, రమ, గ్రామ మాజీ సర్పంచ్‌లు కనిశెట్టి రామునాయుడు, మళ్ళ శ్రీనివాసరావు, జిల్లా సహకారబ్యాంకు మాజీ డైరెక్టరు శరగడం జగ్గారావు, స్కూల్ కమిటీ ఛైర్మన్ ఆళ్ళ రామకృష్ణ, సురేష్, కాళ్ళ ఆదిబాబు, కన్నబాబు,కర్రి జగ్గారావు, నాగశ్రీను, తదితరులు పాల్గొన్నారు.




రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న కేర్ ఆసుపత్రి వైద్యులు

# సమాజ గతికి మార్పు, ఉన్నత విద్యకు సంకేతాలు విశ్వవిద్యాలయాలు


గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి















మొదటి పేజీ తరువాయి

ప్రస్థానాన్ని భవిష్యత్తులో సైతం కొనసాగిస్తుందనే నమ్మకం తనకుందన్నారు. 93 సంవత్సరాల తన ప్రయాణంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎన్నో నూతన కోర్సులను, విభాగాలను అందించి విలువైన మానవ వనరులను తీర్చిదిద్దిందన్నారు.

గవర్నర్ ముందుగా ఏయూ పరిపాలనా భవనం వద్దకు చేరుకున్నారు. ఆయనకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లు స్వాగతం పలికారు. వర్సిటీ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ గవర్నర్‌ను సాదరంగా వర్సిటీకి ఆహ్వానించారు. అనంతరం ఏయూ వైద్య శాలకు చేరుకుని ఏయూతో సంయుక్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన విద్యార్థులతో ముచ్చటించారు. రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాలలోని ఏపిఎస్ఎస్‌డిసి, ఏయూ-సీమెన్స్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందించే నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. అనంతరం వైవిఎస్ మూర్తి ఆడిటోరియం ఎదురుగా మెక్కలు నాటారు. అనంతరం వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

విద్యా శాఖ మంత్రి ఆదిమూలకు సురేష్ మాట్లాడుతూ విద్యా రంగం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశమన్నారు. తాను విద్యాశాఖ మంత్రిగా ఏయూకు రావడం ఆనందాన్ని ఇచ్చిందని, విద్యార్థిగా ఇక్కడకు వచ్చిఉంటే తాను మరింత ఆనందించేవాడినన్నారు. విభిన్న శాస్త్ర అంశాలను అభ్యశించే విద్యార్థులు ఇక్కడ ఉండటం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. విద్యావ్యవస్థకు మూల కేంద్రంగా విద్యార్థులు నిలుస్తారన్నారు. నాణ్యమైన, పరిశ్రమకు అవసరమైన, ఉపాధిని అందించే విద్యను అందించడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. దీనిలో భాగంగా విద్యకు అత్యధికంగా 15.7 శాతం బడ్జెట్ కేటాయింపులు జరిపామన్నారు. విశ్వవిద్యాలయాలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని, సాంకేతిక విద్యకు కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలను నిలుపుతామన్నారు. ప్రభుత్వ విద్యకు, ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రోత్సహించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోందన్నారు.

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా విశాఖ నగరాన్ని సందర్శించడం, ప్రధానంగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. దేశాన్ని నిర్మించే శక్తి విద్యా రంగానికి ఉందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎన్నో నూతన విశ్వవిద్యాలయాల ఆవిర్భావానికి మాతృకగా నిలచిందన్నారు. ఏయూ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ స్థానాలలో నిలచారన్నారు. గవర్నర్ పర్యటన ఆచార్యులకు, విద్యార్థులకు నూతన స్ఫూర్తిని నింపుతుందన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్‌కు అర్హత సాధించిన మూడు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా, రూసా నిధులను సాధించిన పది విశ్వవిద్యాలయాలో ఒకటిగా ఏయూ నిలచిందన్నారు. బోధన, పరిశోధన ప్రధాన అంశాలుగా, ప్రపంచ స్థాయి నిపుణులుగా యువతను తీర్చిదిద్దడం వర్సిటీ ప్రధాన లక్ష్యమన్నారు. పరిశ్రమ, సమాజాన్ని అనుసంధానం చేస్తూ, అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్, జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ తదితరులు పాల్గొన్నారు. వర్సిటీ తరపున గవర్నర్ హరిచందన్‌ను సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రత్యేకంగా పంపిన జ్ఞాపికను గవర్నర్‌కు మంత్రులు అందజేశారు.

## గవర్నర్ బిస్వాభూషన్ హరిచందన్ ను కలిసిన కె కె రాజు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిస్వాభూషన్ హరిచందన్ విశాఖపట్నంలో 2వ రోజు పర్యటనలో భాగంగా ఆంధ్ర యూనివర్సిటీలో పర్యటించారు. ఈ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆ కార్యక్రమంలో పాల్గొని గవర్నర్ బిస్వాభూషన్ హరిచందన్ తో పాటు రాష్ట్ర మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , ఆదిమూలపు సురేష్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వి.యం.ఆర్.డి.ఏ. చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ ,గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి ,పచ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళా విజయప్రసాద్ ,తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమని విజయనిర్మల హాజరయ్యారు.


ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్ విశ్వ భూషన్ హరిచందన్ మొదటిసారి విశాఖ విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన విఎంఆర్డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను కలిసిన కమలదళ నేతలు



విశాఖపట్నం : గురువారం భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, విశాఖపట్నం మాజీ ఎంపీ డా కంభంపాటి హరిబాబు ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర, నగర నాయకులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ గారిని గవర్నర్ బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా నియమిపబడినందుకు ఆయనకు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా నాయక ులందరూ ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పీవీ చలపతిరావు మరియు మాజీ ఎంపీ డా కంభంపాటి హరిబాబుతో తనకున్న అనుబంధాన్ని గవర్నర్ గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ డా. కంభంపాటి హరిబాబుతో పాటు మాజీ ఎమ్మెల్సీ పీవీ చలపతిరావు , మాజీ శాసనసభాపక్ష నేత, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ , రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు, నగర అధ్యక్షులు వీ నాగేంద్ర , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరావు , ప్రకాష్ రెడ్డి , నరేంద్ర ప్రకాష్ , నాయుడు , సన్యాసిరావు , నగర ప్రధాన కార్యదర్శి కేశవకాంత్, జీ దామోదర్ యాదవ్ , నగర ఉపాధ్యక్షుడు గోలి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌కు గాడ్ ఆఫ్ హానర్

విశాఖపట్నం : పోర్టు ట్రస్ట్ లో ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్ విశ్వ భూషణ్ హరి చందన్ పర్యటించారు పోర్ట్ చైర్మన్ రింకేశ్ రాయ్ మరియు డిప్యూటీ చైర్మన్ పి ఎల్ హరినాథ్ లు గవర్నర్ కు ఘనంగా స్వాగతం పలికారు. సిస్ఎఫ్ సిబ్బంది గవర్నర్ కు గాడ్ ఆఫ్ హానర్ తో స్వాగతం పలికారు.

అనంతరం పోర్ట్ కార్యకలాపాలను గవర్నర్ క్రూజ్ లాంచ్ లో పర్యటించి పరిశీలించారు. పోర్ట్ చైర్మన్ పోర్ట్ లో జరుగుతున్న వ్యాపార కార్యకలాపాలు ఎగుమతులు దిగుమతులు మౌలిక వసతులు వంటి అంశాలను వివరించారు. పోర్ట్ లో జరుగుతున్న వ్యాపార అభివృద్ధి కార్యకలాపాలపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ విభాగాధిపతి లు సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు..




ఏపీ నూతన గవర్నర్ బిశ్వభూషణ్‌ను కలిసిన సింహాచల దేవస్థానం ఈఓ.

## ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్. డిగ్రీ కళాశాల అవగాహన సదస్సు

భీమునిపట్టణం: స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాల లో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో ఇఎం పవర్ ఇన్స్టిట్యూట్ నుండి క్రాంతి ప్రియ జీవితంలో విజయాలు ఎలా సాదించాలి అనే అంశంపై వారికి అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డా.టి. గ్లోరి దయాకుమారి, జే.కె.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్.జి. నాగలక్ష్మి వుయ్ కేర్ యు వెంపాడ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యాపరిషత్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల కమిటీలు

భీమునిపట్నం: అఖిల భారతీయ విద్యా పరిషత్ (ఎ.బి.వి.పి) జిల్లా కన్వీనర్ లోడగల అచ్చిబాబు ఆద్వర్యంలో గురువారం జూనియర్ కళాశాల కమిటీలు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్డులలో దేశభక్తిని నింపి విద్యార్థుల సమస్యల పై నిరంతరం రాజీ లేని పోరాటాలు (ఎ. బి వి పి) చేస్తుందని తెలిపారు. తగరపువలస శ్రీ కృష్ణ కళాశాలలో కమిటిని వేసారు. ప్రేసిడెంట్ గా కె.సూరిఅప్పడు, సెక్రెటరీగా దిలీప్ కుమార్, కాలేజి కన్వీనర్ గా ఎం.శ్రావణ, లను నియమించామని నగర ప్రేసిడేంట్ నరసింగ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ లొడగల. అచ్చిబాబు, జగదీష్ , అప్పలరమణ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరిస్తా: అవంతీ



భీమునిపట్నం: తగరపువలస జోన్ పరిది లొ ఉన్న 10,11,12 వార్డులలో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గురువారం పర్యటించి ప్రజలను నేరుగా సమస్యలని అడిగి తెలుసుకొని వాటిపై అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ తాగునీరు కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యని త్వరలో పరిష్కరిస్తానని అన్నారు. అలాగే గవేర్నమేంట్ స్థలం ఎక్కడ వున్నాదో గుర్తించి ప్రతీ పేదవాని సొంత ఇల్లు కలను నిజం చేస్తామని, డ్రైనేజ్ వ్యవస్తను ఆదునీకరిస్తామని తెలియజేసారు.అనంతరం వృద్దులకు పింఛన్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోనల్ కమీషనర్ సి.హెచ్ గోవిందరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కరుణాకర్ రెడ్డి, బాస్కర్ రెడ్డి, జీరు.వెంకట రెడ్డి, జే ప్రసాద్, వి కొండబాబు, ఎ నర్సింగరావు,డి హరికిరణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతోనే డెంగ్యూ నివారణ సాధ్యం

### జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ బి.సింహాచలం



కంచరపాలెం: పరిశరాల శుభ్రతతోనే డెంగ్యూ దోమ నివారణ సాధ్యమని జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ బి.సింహాచలం పెర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 31 వ వార్డు పరిది ఎరుకమాంబ గుడి పరిశార ప్రాంతంలో గురువారం ఉదయం ఆయన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు పలు సూచనలు చేసిన ఆయన ఎప్పటికపుడు ఇంట్లో వుండే ఫ్రిజ్ , ఎయిర్ కూలర్లు, ఇంటి ఆవరణలో ఉండే నీళ్ల కుండీలు శుభ్ర పరుచుకోవాలని సూచించిన ఆయన వారానికి ఒక్క రోజు డ్రై డే గా పాటించాలని ఈసందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ వార్డ్ శానిటరీ ఇనస్పెక్టర్ పారిశుద్య సిబ్బందిలు పాల్గున్నారు.

## పి.ఎ.సి.ఎస్ సభ్యులు నామినేటేడ్



భీమునిపట్నం: స్థానిక మంత్రి అవంతీ కార్యాలయం లో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాసరావు ఆద్వర్యంలో పి ఎ సి ఎస్ సభ్యులు నామినేట్ చేశారు. భీమిలి మండలం మజ్జివలస పి.ఎ.సి. ఎస్. ప్రెసిడెంట్ గా చేల్లూరి పైడి అప్పలనాయుడు, సభ్యులుగా జి. బంగారు నాయుడు, బి.శివ,అలాగే తగరరపు వలస పి.ఎ.సి.ఎస్. ప్రెసిడెంట్ గా అక్కరమాని రామునాయుడు, సభ్యులు గా ఆర్ పద్మావతి,సి హేచ్ ఎల్లయ్య రెడ్డి, ఆనందపురం మండలం అనందపురం పి ఎ సి ఎస్ ప్రెసిడెంట్ గా పాండ్రంగి అప్పారావు, సభ్యులు గా ఎద్దు తోటయ్య, పాండ్రంకి సూర్యనారాయణ, వేములవలస పి ఎ సి ఎస్ ప్రెసిడెంట్ గా మరుపిల్ల రామ సత్యం, సభ్యులు గా పల్లి తవుడమ్మ,బంగారి అప్పన్న, పద్మనాభం మండలం రెడ్డిపల్లి పి ఎ సి ఎస్ ప్రెసిడెంట్ గా సుంకరి గిరిబాబు, సభ్యులు గా బి. అప్పారావు, వై రాములమ్మ, పద్మనాభం పి.ఎ.సి.ఎస్. ప్రెసిడెంట్ గా ఎం. నారాయణరావు, సభ్యులు గా టి. పద్మనాభం, సి. హేచ్. రమణ , పాండ్రంగి పి.ఎ.సి. ఎస్ ప్రెసిడెంట్ గా ఆర్ .ఎస్. సి. ఎల్.సన్యాసిరావు, సభ్యులు గా ఎ.అప్పారావు, కె సత్యనారాయణ, బాందేవుపురం పి ఎ సి ఎస్ ప్రెసిడెంట్ గా బి.శ్రీనివాసరావు, సభ్యులు గా కె.సన్యాసిరావు, డి.అప్పన్న, గంధవరం పి. ఎ. సి. ఎస్ ప్రెసిడెంట్ గా గణపతిరాజు వెంకట కృష్ణ, సభ్యులు గా కె.ప్రభాకరరావు,బి నాగరాజు లు నామినేటేడ్ అయ్యారు.అలాగే డి.సి.సి.పి. చైర్మన్ గా సుంకరి. గిరిబాబు, ఉపాధ్యక్షులు గా సుంకరి.గిరిబాబు లు ఎంపికయ్యారు. అనంతరం పి. ఎ. సి. ఎస్ కొత్తగా నామినెటేడ్ అయినా కార్యవర్గాన్ని అభినందించి ఈ యొక్క కమిటీలు నూతన కార్యవర్గం వచ్చినందుకు సుమారుగా 6 నెలలు పాటు ఈ యొక్క బాధ్యత వహిస్తారని ప్రతి సొసైటీ కి ఒక చైర్ పర్సన్ ఇద్దరు పర్సన్స్ ఉంటారని తెలియపరిచారు. మా ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతులకు సకాలంలో సరైన ఎరువులు సబ్సిడీ మీద అందిస్తుందని. కల్తీ లేని ఎరువులు అందించటమే మా పూర్తి లక్ష్యమని నేరుగా రైతులకు ప్రభుత్వంమే నేరుగా ఇన్సూరెన్స్ కడుతుందని అందువల్ల ఏ యొక్క రైతుకూడా ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం లేదని, ప్రతి రైతు కూడా గుండెల మీద చెయ్యి వేసుకొని ధైర్యంగా ఉండచ్చుని చెప్పారు, రైతులకు సరైన గిట్టుబాటు వచ్చే విధంగా ధరల సరళీకరణ చెయ్యబడుతుంది తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం సభ్యులు వై కా పా సినియర్ నాయుకులు పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ వద్ద టిడిపి నాయకుల నిరసన




భీమునిపట్నం: అన్నా క్యాంటీన్ లలో గురువారం నుండి భోజన సౌకర్యం నిలిపివేస్తున్నట్లు రాష్ట్రపభుత్వం ప్రకటించడంతో భీమిలి టిడిపి డివిజన్ కమిటీ అధ్యక్షులు గంటా నూకరాజు ఆద్వర్యంలో నిరసన తెలియ జేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి నూకరాజు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు టిడిపి పార్టీని స్థాపించి ముఖ్యమంత్రి అయిన తరువాత నిరుపేదలకు మూడుపూటలా కడుపు నిండా అన్నం పెట్టాలనే ఒకే ఒక ఉద్దేశ్యంతో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం పెట్టి పేదల గుండెల్లో సమిచితమైన స్థానం సంపాదించారని తెలియజేసారు. ఆయన సిద్ధాంతాన్ని గౌరవించి తెలుగుదేశం పార్టీ విధివిధానాలకు కట్టుబడి నిరుపేదలు ఎక్కువగా ఉండే ప్రాంతంలో పూటకి ఐదు రూపాయలు చొప్పున ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రికి భోజనం మూడుపూటలా 15 రూపాయలకే అన్న క్యాంటీన్ ల ద్వారా ఏర్పాటు చేసారని. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కొన్నివేల మంది భోజనం చేసి వారి జీవనోపాధి సాగిస్తున్నారని గంటా.నూకరాజు తెలియజేసారు. ఎంతో మంచి సాహుద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ పథకం ఎంతోమంది నిరుపేదలకు కడుపు నింపుతున్న ఈ పథకం కేవలం అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాన్ని కక్షపూరితముగా నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం చాలా హేయమైన చర్య అని తెలిపారు. వెంటనే అన్న క్యాశీటీన్ లను పునరుద్ధరించాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు. దానంలో కన్నా అన్నదానం గొప్పదని భావించి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్న క్యాశీటీన్ ల ద్వారా మూడు పూటలా రుచికరమైన ఆహారం పెట్టిన కేంద్రాలను కేవలం నారా చంద్రబాబు నాయుడు మీద వ్యక్తిగతమైన చర్య కారణముగా అన్నా క్యాశీటీన్ లను మూస్తున్నట్లు ప్రకటించి నిరుపేదల కళ్ళల్లో కారశీ కొట్టారని గంటా నూకరాజు తెలియ జేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు రావడం మారడం సహజమని కానీ గత ప్రభుత్వం చేసిన మంచి పథకాలను కూడా కక్షపూరితమైన స్వభావంతో నిలిపివేయడం రాజ్యాంగ విరుద్ధమని గంటా నూకరాజు తెలిపారు. అన్న క్యాశీటీన్ లలో పనిచేస్తున్న వేలమంది కార్మికులు వీధిన పడ్డారని ఈ విషయమై ప్రభుత్వం పునఃరాలోచించాలని గంటా నూకరాజు చెప్పారు. వెంటనే మూసివేసిన అన్న క్యాశీటీన్ లను తెరవాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తో నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, గిడుతూరి శ్రీనివాసరావు, గూడుపు రాజు రాజగిరి రమణ, వాసుపల్లి వంశీ, కె.ఎస్.ఆర్.కృష్ణారావు, దాసరి వెంకటేష్ స్థానిక గ్రామస్తులు పాల్గొ న్నారు.

## తల్లిపాలు వారోత్సవాలు



భీమునిపట్నం; స్థానిక ఎగువపేట అంగన్వాడి ప్రీ స్కూల్ వద్ద తల్లిపాలు వారోత్సవాలు గురువారం నుండి ఈ నెల ఏడు వరకూ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భీమిలి పుర వీదుల్లో ర్యాలీ నిర్వహించి తల్లిపాలు యొక్క ప్రాదాన్యత ను వివరించారు. ఈ కార్యక్రమం లో సి.డి.పి.ఓ. డి.వెంకటేశ్వరి, సి.హేచ్.సి. డాక్టర్ వసుందర, సూపర్ వైజర్ ఆర్.నాగేశ్వరి, అంగన్వాడి టిచర్స్ , తల్లులు, పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపార వేత్త నారాయణరావు మృతి



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక ప్రముఖ వ్యాపార వేత్త సూదాబత్తుల.నారాయణరావు గత కొంత కాలముగా కిడ్నీ సమస్యతో బాధపతున్నారు.ఆయనకు ఆరోగ్యం బాగోలేక మూడు రోజుల క్రితం కాకినాడ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు.ఆయన మృతి పట్ల బంధువులు, గ్రామ ప్రజలు తీవ్ర ధిగ్భ్రాంతి చెందారు.అన్నవరం దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్ ఆయన మృత దేహన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.అదేవిధంగా ఆయన మృతి పట్ల వీర్ల.సూరిబాబు,చక్రరావు,రాంబాబు మరియు పదిలం.బెన్నబాబు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ షెడ్యూల్ విడుదల

దిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీలో కరణం బలరాం, ఆళ్ల నాని, కోలగట్ల వీరభద్ర స్వామి.. తెలంగాణలో యాదవ రెడ్డి స్థానాల్లో కొత్త వారిని ఎన్నుకునేందుకు వీలుగా షెడ్యూల్ జారీ చేసింది. గతంలో తెదేపా నుంచి కరణం బలరాం, వైకాపా నుంచి ఆళ్ల నాని, కోలగట్ల వీరభద్రస్వామి ఎమ్మెల్సీలుగా ఉండేవారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వీరంతా ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. తెలంగాణలో తెరాస ఎమ్మెల్సీగా ఉన్న యాదవరెడ్డి పార్టీ ఫిరాయించారనే అంశంలో అనర్హత వేటు పడింది. ఈ నేపథ్యంలో ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈనెల 7న దీనికి సంబంధించిన నోటిఫికేషన్ను విడుదల చేయనుంది.

## అంథ విద్యార్థులకు బట్టలు, సబ్బులు వితరణ



సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక చలపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులు కీ.శే పూడి శ్రీనువాసరావు నాల్గవ వర్థంతిని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బి.కుమార స్వామి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి శ్రీనువాసరావు ఎంతగానో కృషి చేసారని , అందరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బి.కుమారస్వామి ఆధ్వర్యంలో హెల్పింగ్ హేండ్ సేవాసంస్థలో సుమారు 25 మంది అంథ విద్యార్థులకు బట్టలు, సబ్బులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా లలితా సహస్ర హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి తొలిపావాంచ వద్ద కొలువైయున్న కనకదుర్గమ్మవారి ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం లలితా సహస్రహోమం అత్యంత ఘనంగా జరిగింది.ఉదయం 10 గంటలకు పండితులు గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం హోమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 11 గంటలకు పూర్ణహుతి నిర్వహించారు. పూజా కార్యక్రమాలను చల్లపల్లి. ప్రసాద్ శర్మ, కూచిభట్ల ప్రసాద్, పెండ్యాల. లక్ష్మీనారాయణ మరియు వేదపండితులు నిర్వహించారు.

వేద పండితులు వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సత్యదేవుని 129వ జయంతి ఉత్సవాలు

### - సాయంత్రం 7 గంటలకు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మండపంలో ఫలపుష్ప సేవ.

### - కోరిన కోర్కెలు తీర్చే భక్త వరదుడు శ్రీ సత్యదేవుడు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ సత్యదేవుని జయంతి సందర్భంగా శ్రావణ శుద్ద పాడ్యమి తత్కాల విదియ శుక్రవారం అనగా నేడు తెల్లవారుజామున 2-00 గంటలకు సుప్రభాతం, 4-00గంటలకు శ్రీ స్వామి వారి, అమ్మవార్లకు మహన్యాసపూర్వక పంచామృత అభిషేకము, ఉదయం 10-30 ని.లకు వెండి రథం పై శ్రీ స్వామివారి ప్రాకార సేవ 11-00 గంటలకు పూర్ణాహుతి అనంతరం పండిత సత్కారములు జరుగును. సాయంత్రం 7-00 గంటల నుండి శ్రీ స్వామి వారి నిత్య కళ్యాణ మండపం నందు ఫల పుష్ప సేవ కార్యక్రమం జరుగును.ఈ ఫల పుష్ప సేవకు శ్రీ స్వామి,అమ్మవార్లను వివిధ రకాల ఫలాలు, పుష్పాలతోనూ అలంకరించిన మండపంలో ఉంచి పూజలు నిర్వహిస్తారు. కొండ దిగువన స్వామి, అమ్మవార్ల కు వెండి గరుడ సేవతో శ్రీ సత్యదేవుని ఆవిర్భావ సేవలు ముగుస్తాయి. శ్రీ సత్యదేవుని ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం తాపేశ్వరం శ్రీ భక్తాంజనేయ సురుచి ఫుడ్ వారిచే 500 కేజీల లడ్డు ప్రసాదం స్వామివారికి సమర్పించడం విశేషం.ఈ లడ్డు ప్రసాదము శ్రీ స్వామివారి జయంతి అనంతరం శనివారం ఉదయం భక్తులకు ప్రధాన ఆలయం నందు ప్రసాదముగా వితరణ చేస్తారు.

**అన్నవరం క్షేత్ర చరిత్ర**

ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారు అన్నవరం రత్నగిరి పర్వతంపై 1891-ఖర నామ సంవత్సరంలో శ్రావణ శుద్ధ విదియ రోజున ఒక అంకుడు చెట్టు కింద తాను వెలుస్తానని సమీపంలోని గోర్స దివాణం జమీందార్ రాజా ఇనుగంటి.వెంకట రామరాయలకు శ్రీసత్యనారాయణస్వామి స్వయంగా కలలో కనిపించి చెప్పారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది.ఈ విషయాన్ని ఆ రాజా తమ గ్రామపెద్దలకు వివరించగా అంతా కలిసి స్వామి విగ్రహాల కోసం వెతికారు.కలలో చెప్పినట్లుగా అంకుడు చెట్టు వద్ద శ్రీసత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలు దొరికాయి. తాత్కాలికంగా అక్కడ పందిరి వేసి విగ్రహాలు ప్రతిష్ఠించారు.ఆ తర్వాత ప్రధానాలయం నిర్మించారు.మరోసారి జీర్ణోద్ధరణ చేసి ఇప్పుడున్న ఆలయాన్ని,రాజగోపురాన్ని నిర్మించారు. కోరిన కోర్కెలు తీర్చే భక్త వరదుడు అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి అన్నవరాలు ఇచ్చే స్వామిగా,భక్తుల కొంగు బంగారంగా తూర్పుగోదావరి జిల్లా అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం ప్రసిద్ధికెక్కింది.సత్యనారాయణ స్వామికి కుడిపక్కన ఈశ్వరుడు, ఎడమ పక్కన అనంతలక్ష్మి అమ్మవారు దర్శనమిస్తారు. ఇక్కడ స్వామివారిని రెండు అంతస్తుల్లో దర్శించుకోవాల్సి ఉంటుంది. మొదటి అంతస్తులో స్వామివారి మూలస్తంభం పాదాలు దర్శించుకొని మెట్లపైగా



పైఅంతస్తుకు వెళితే శ్రీసత్యనారాయణస్వామి, మహేశ్వరుడు, అనంతలక్ష్మి అమ్మవారు ఒకే పీఠంపై కనువిందు చేస్తారు. ఇలా ఒకే పీఠంపై శివ-కేశవులు, అమ్మవారు కనిపించే ఆలయం మరెక్కడా లేదు. ఇక్కడ రోజూ సుప్రభాత సేవ మొదలు పలు ప్రత్యేక కార్యక్రమాలు, ఉత్సవాలు, హోమాలు నిర్వహిస్తుంటారు. నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ప్రధానంగా వివాహాది శుభకార్యాలకు ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది.కొత్తగా పెళ్లై%న దంపతులు తప్పనిసరిగా సత్యదేవుని వ్రతం చేయడం తెలుగు ప్రజల సంప్రదాయము.ఈ వ్రత విశిష్టతను పురాణాల్లో సైతం వివరించారు.ఆ మేరకు ఇక్కడ రోజూ సత్యదేవ వ్రతాలు తిరుమల తరహాలో నిత్య కల్యాణాలు జరుగుతుంటాయి.

## చదువులో ఉండే నిజమైన ఆనందాన్ని ఆస్వాదించండి

### గీతం విద్యార్థులతో బ్రహ్మకుమారి మాధురి

సాగర్‌నగర్ : తల్లితండ్రుల ఆకాంక్షలను, జీవితంలో సాధించాల్సిన లక్ష్యాలను ప్రతిరోజు మననం చేసుకుంటూ అనవసర విషయాలకు, ఆకర్షణలకు లోనుకాకుండా చదువులో ఉండే నిజమైన ఆనందాన్ని యువత ఆస్వాధించాలని ప్రజాపిత బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం సిస్టర్ మాధురి పిలుపునిచ్చారు.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నూతనంగా ప్రవేశం పొందిన ఇంజనీరింగ్ ప్రధమ సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి గురువారం ఆమె ప్రసంగించారు. జీవతం అందమైన నందన వనం లాంటిదని నిర్లక్ష్యంగా వ్యవహరింస్తే ఆందోళనకరంగా మారుతుందని గ్రహించాలన్నారు. మొబైల్ ఫోన్‌ల వాడకం, ఫేస్‌బుక్, ఛాటింగ్‌లు, సినిమాలతో లభించే ఆనందం తాత్కాలికమనేది గుర్తించాలన్నారు. ఇంటర్మీడియట్ వరుకు వెన్నంటి ఉండే తల్లితండ్రులు ఇంజనీరింగ్ నుంచి వెంట ఉండరని అయితే అలా లభించిన స్వేచ్ఛని దుర్వినియోగం చేసుకుంటే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్‌లో 90 శాతానికి పైగా మార్కులు వచ్చిన విద్యార్థులు ఇంజనీరింగ్‌లో ఇబ్బందులు ఎదుర్కొవడానికి కారణం కేవలం నిర్లక్ష్య వైఖరేనని ఆమె పేర్కొన్నారు.ఇంనీరింగ్‌లో మొదిటి మూడు సంవత్సరాలు సరదాగా గడిపి నాల్గువ ఏడాదిలో వత్తిడి పెంచుకోవడం సరికాదని సూచించారు.విద్యార్థులు తల్లితండ్రులు గర్వపడేలా ప్రవర్తనను తీర్చిదిద్దుకోవాలని, జీవతాన్ని అర్థవంతంగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం సవన్వయ కర్త డాక్టర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్, విద్యార్థి వ్యవహరాల డైరక్టర్ కె.వీరభద్రం ఈ సందర్భంగా సిస్టర్ మాధురిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## గీతంలో తల్లి పాల వారోత్సవాలు ప్రారంభం

### గీతం జిమ్‌సర్ ఆసుపత్రి పి.శ్యామ్‌ప్రసాద్

సాగర్‌నగర్ : ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లి పాలు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తాయని ఈ దృష్ట్యా తల్లి పాల సంస్కృతిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్యామ్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా జిమ్‌సర్ ఆస్పత్రి ప్రాంగణంలో గురువారం తల్లి పాల వారోత్సవాలను ప్రారంబించారు.

పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వవలసి ఉండగా దేశంలో కేవలం 55 శాతం మంది పిల్లలకు మాత్రమే తల్లిపాలు దక్కుతున్నాయని వివిధ సర్వేల్లో వెల్లడైందన్నారు.బిడ్డ పుట్టిన తరువాత తల్లి నుంచి మూడు రోజుల పాటు అందే తల్లి పాలు చిక్కగా పోషక పదార్థాలతో ఉంటాయని వీటిని అందించటం తప్పనిసరి అని అన్నారు.

# సి.ఎం.ఆర్. ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

## జి.వి.ఎం.సి. హైస్కూల్, ప్రకాశ్ రావుపేటలో..







విశాఖ సిటీః మహా విశాఖ నగరంలో పేరుగాంచిన సిం.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకట రమణ పేద పిల్లల నిమిత్తం వారు చేసే సేవ అమోఘం, గత 11 సంవత్సరాలుగా వారి సేవలు జి.వి.ఎం.సి. హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ లో పొందుతున్నారు. 2007-2008 సంవత్సరంలో స్వీకారం ప్రాజెక్టు ద్వారా పాఠశాలలను దత్తత తీసుకుని పాఠశాల భవనాన్ని ఆధునీకరణ చేసి విద్యార్థులకు కావలసిన సదుపాయాలను అనగా బెంచిలు, బల్లలు, టేబుల్స్, కుర్చీలు, ఫ్యానులు, లైటులు మరియు యూనిఫాంలు పంపిణీ చేయటం జరిగింది. ప్రతి సంవత్సరం పుస్తకాలు, 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ సమయంలో టిఫిన్స్ అందచేసారు. త్రాగునీటికై ఆర్.ఓ.టి. ఏర్పాటు చేశారు. జాతీయ పండుగల నాడు పిల్లలకు స్వీట్లు పంచుతున్నారు. పాఠశాల నిర్వహణకు, విద్యార్థుల ప్రగతికై అన్నివిధాలా సహాయ సహకారాలు అందచేస్తున్నారు. ఆయన సహాయ సహకారాలతో పాఠశాల విద్యార్థులు కూడా 10వ తరగతిలో మంచి ప్రగతి సాధిస్తున్నారు. ఇప్పటివరకు ముగ్గురు విద్యార్థులు ఐ.ఐ.ఐ.టి. లో సీటు సాధించారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా 294 మంది విద్యార్థులకు 8692 పాఠ్య పుస్తకాలు సిం.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ చేతు మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

# విమాన సర్వీసులు పునరుద్ధరించండి

### విజయవాడ నుంచి విశాఖకు లేట్ నైట్

### హైదరాబాద్ నుంచి విశాఖకు వయా విజయవాడ మీదుగా స్లాట్ కేటాయించండి

### ఎయిర్ ఇండియా సీఎండీ అశ్వని లోహాణికి విన్నవించిన విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



న్యూఢిల్లీః విశాఖ నుంచి నేరుగా విజయవాడకు ఎయిర్ ఇండియా విమాన సర్వీసులను పునరద్ధరింపచేయాలని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఎయిర్ ఇండియా సీఎండీ అశ్వని లోహాణి ని కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీ ఎయిర్ లైన్స్ హౌస్‌లో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేస్తారు. తదుపరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ఆర్థిక రాజధానిగా ఉన్న విశాఖ పట్నం నుంచి రాజధాని అమరావతి కు నిత్యం ఎందరో వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వ ఉద్యోగులు, ఐటి రంగ నిష్ణాతులుతో పాటు పలువురు ప్రముఖులు రాకపోకలు సాగిస్తారనీ , ఈనేపథ్యంలో విశాఖ నుంచి నేరుగా హైదరాబాద్‌కు వయా విజయవాడ మీదుగా విమాన సర్వీసులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు..

ఆ విమాన సర్వీసులను విశాఖ నుంచి విజయవాడకు వేకువజామున నడిపేలా, తిరిగి విజయవాడ నుంచి రాత్రి సమయంలో విశాఖకు చేరుకునేలా స్లాట్ కేటాయించాలని కోరారు. ఈ విషయం పై ఎయిర్ ఇండియా సీఎండీ సానుకూలంగా స్పందించారు.

తదుపరి మాట్లాడిన ఎలియన్స్ ఎయిర్ లైన్స్ సీఈవో సుబ్బయ్య నేవీకి సంబంధించి స్లాట్ క్లియరెన్స్ రావాల్సి ఉందనీ, ఆ దస్త్రాలు వారి వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విశాఖ ఎంపీ చొరవతో క్లియరెన్స్ అయితే త్వరలో స్లాట్ బుక్ చేస్తామన్నారు.

స్పందించిన ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

తాను నేవీ అధికారులతో మాట్లాడి క్లియరెన్స్ తెస్తామనీ హామీనిచ్చారు.

# ప్రపంచ వాణిజ్యరంగంలో సరికొత్త మార్పులు

### గీతం వర్సిటీలో స్పెయిన్ వాణిజ్య నిపుణుడు డాక్టర్ కార్లస్



సాగర్‌నగర్ః సమాచార సాంకేతిక విప్లవంతో అంతర్జాతీయ వాణిజ్యంలో ఆదిపత్యం చెలాయించే అగ్రరాజ్యాల పాత్ర క్రమేపీ కనుమరుగవుతోందని ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఇన్నోవేషన్ లకు ప్రాధాన్యత పెరిగి సరికొత్త వాణిజ్య అవకాశాలు రంగంపైకి వస్తున్నాయని స్పెయిన్‌కు చెందిన ఐక్యూఎస్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ కార్లస్ మోస్‌లారెస్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన " ప్రపంచీకరణ-ప్రస్తుత వాణిజ్య రంగంలో కొత్త పుంతలు" అనే అంశంపై ప్రసంగించారు.1950 సంవత్సర కాలంలో ప్రపంచంలోని 18శాతం జనాభా పట్టణాలలో నివసిస్తే నేడు అది 50 శాతానికి పెరిగిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆఫ్రికా, ఆసియా దేశాలలో అత్యధిక జనాభా నమోదు కానున్నాదని ఈ దృష్ట్యా పెరిగే జనాభా అవసరాలు నూతన తరం వాణిజ్య అవకాశాలను సృష్టిస్తాయని ఆయన అభిప్రాయిపడ్డారు.

ప్రపంచంలోని వివిధ దేశాలు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తుండగా భారత దేశం నుంచి నైపుణ్యం గల మానవ వనరులు వివిధ దేశాలకు ఎగుమతి అవుతున్నట్లుగా భావించవచ్చున్నారు. అయితే నూతన అన్వేషణలపై పెట్టుబడులు పెట్టడానికి వెంచర్ కాపిటలిస్టులు ముందుకు రావడం, ఎంజెల్ ఇన్‌వెస్టర్లు తయారు కావడం, మైక్రోఫైనాన్స్ వంటివి అంతర్జాతీయ వాణిజ్యంలో సరికొత్త మార్పులని ఆయన పేర్కొన్నారు. బిగ్‌డేటా, డేటామైనింగ్, కృత్రిమ మేధ, ఎనలిటిక్స్ వంటివి కొత్త ఉద్యోగాలు సృష్టికి దారితీస్తున్నాయన్నారు. కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతం రావు అద్యక్షత వహించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డైరక్టర్ కె..పి.కిషన్ తదితరులు పాల్గొన్నారు. గీతం అధ్యక్షులు ఎమ్.శ్రీభరత్ తనను కలిసిన డాక్టర్ కార్లస్ మోస్‌లారెస్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు.గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### బౌలింగ్ కోచ్ రేసులో భారత మాజీ బౌలర్



ముంబయి: మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ టీమిండియా బౌలింగ్ కోచ్ పదవికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. 90ల్లో టీమిండియా బౌలింగ్ దళంలో జవగళ్ శ్రీనాథ్‌తో కలిసి ఆయన బంతిని పంచుకున్నారు. అంతర్జాతీయ కెరీర్‌లో 161 వన్డేలాడిన వెంకటేశ్ 196 వికెట్లు, టెస్టుల్లో 33 మ్యాచ్‌ల్లో 96 వికెట్లు తీశారు.

### రైతులను మోసం చేయబోయి జగన్ సున్నా అయ్యారు

అమరావతి: అసెంబ్లీ సాక్షిగా మాట మార్చాం, మడమ తిప్పాం..

దేశంలో ఎక్కడా లేనివిధంగా వైఎస్‌ఆర్ సున్నా వడ్డీ రుణాలంటూ.. రైతులను మోసం చేయబోయి సీఎం జగన్ సున్నా అయ్యారని టీడీపీ నేత, మాజీ మంత్రి నారా లోకేష్ నాయుడు ట్విట్టర్‌లో విమర్శించారు.

# అయోధ్యపై మధ్యవర్తిత్వం నివేదిక

## నేడు విచారణ జరపనున్న సుప్రీంకోర్టు





దిల్లీ: అయోధ్యలోని రామ జన్మభూమి - బాబ్రీ మసీదు భూవివాదంలో సామరస్య పరిష్కారం కోసం మధ్యవర్తిత్వం చేపట్టిన ముగ్గురు సభ్యుల కమిటీ నేడు సర్వోన్నత న్యాయస్థానికి నివేదిక సమర్పించింది. ఈ వ్యవహారంలో మధ్యవర్తిత్వం కోసం కోర్టు ఇచ్చిన గడువు జులై 31తో ముగిసింది. దీంతో జస్టిస్ ఖలీఫుల్లా నేతృత్వంలోని కమిటీ నేడు నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించింది. దీనిపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం శుక్రవారం విచారణ జరపనుంది. రోజువారీ విచారణ చేపట్టాలా వద్దా అన్న అంశంపై నిర్ణయం తీసుకోనుంది.

అయోధ్య వివాదంలో సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించడానికి అవకాశముంటే సూచించాలని ఈ ఏడాది మార్చి 8న సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యులతో కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ జడ్జి ఎఫ్.ఎం.ఖలీఫుల్లా, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్, ప్రముఖ సీనియర్ న్యాయవాది శ్రీరామ్ పంచు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. అయితే మధ్యవర్తిత్వ ప్రక్రియలో పురోగతి చోటుచేసుకోవడం లేదని, దాన్ని రద్దు చేసి న్యాయస్థానమే విచారణ జరపాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానంలో ఇటీవల పిటిషన్ దాఖలైంది.

ఈ పిటిషన్‌పై జులై 11న విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ రంజన్ గొగొయి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. మధ్యవర్తిత్వ ప్రక్రియలో ఇప్పటి వరకు చోటుచేసుకున్న పురోగతిని తెలియజేస్తూ జులై 18లోగా తమకు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల ప్రకారం కమిటీ పురోగతి నివేదిక అందించింది. దీన్ని పరిశీలించిన ధర్మాసనం.. జులై 31 వరకు మధ్యవర్తిత్వం కొనసాగించి ఆగస్టు 1న నివేదిక ఇవ్వాలని సూచించింది. మధ్యవర్తిత్వ కమిటీతో సామరస్య పరిష్కారం సాధ్యం కాకపోతే తామే రంగంలోకి దిగి రోజువారీ విచారణ చేపడతామని కోర్టు ఇదివరకే స్పష్టం చేసింది.

# పోలవరంలో వరద తగ్గుముఖం



ఏలూరు: పోలవరం వరద ప్రవాహం క్రమేపి తగ్గుతోందని పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జి మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పోలవరం వరద పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని, మంత్రి తానేటి వనిత, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోలవరం ఎగువనున్న 19 గ్రామాలకు మూడు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువుల సరఫరా చేశామన్నారు. పోలవరంలో మూడు, వేలేరుపాడులో రెండు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు.

# దేవాదాయశాఖ ఈవో ఇంటిపై ఏసీబీ దాడులు

ఆదోని మార్కెట్ (కర్నూలు): ఆదోని పట్టణంలో దేవాదాయ శాఖ ఈవో రాంప్రసాద్ ఇంటిపై గురువారం ఉదయం ఏసీబీ అధికారుల బృందం దాడులు నిర్వహించింది. దాడుల్లో బంగారు ఆభరణాలు, పలు డ్యాక్యుమెంట్లు నగదు తదితరాలు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ నాగభూషణం మాట్లాడుతూ.. ఆదాయానికి మించిన ఆస్తుల సమాచారంతో కోర్టు సెర్చ్ వారెంట్ ద్వారా ఈవో రాంప్రసాద్ ఇంటిపై ఏసీబీ తనిఖీలు చేసిందన్నారు. తనిఖీల్లో మూడు నివాసాలు (రెండు ఆదోనిలో, ఒకటి కర్నూలులో), భార్య పేరుపై 23 హౌస్ ఫ్లాట్లు, రూ.3లక్షల నగదు గుర్తించామన్నారు.

దీంతోపాటు 250గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.15.50 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రూ.28.44లక్షల వడ్డీకి ఇచ్చిన ప్రామిసరీ నోట్లు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఈయన గూడూరు గ్రూప్స్ ఆలయాల ఈవోగా పనిచేస్తున్నారన్నారు.

ఈ మేరకు ఆయన్ను అరెస్టు చేశారు. శుక్రవారం ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామన్నారు. దాడుల్లో ఏసీబీ ఎస్సైలు ఖాదర్ బాషా, శ్రీధర్, సిబ్బంది చక్రి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.






# బందరు పోర్టును ఎంతకు అమ్మేశారు?

### వైకాపా ప్రభుత్వంపై మండిపడ్డ దేవినేని, కొల్లు




అమరావతి: ప్రభుత్వం మారగానే బందరు పోర్టు పనులు చేసే యంత్రాలు వెనక్కిపోయాయని మాజీ మంత్రులు దేవినేని ఉమ, కొల్లు రవీంద్రలు మండిపడ్డారు. ప్రభుత్వ బెదిరింపులకి భయపడి ఆ నిర్మాణ సంస్థ వెనక్కి పోయిందని విమర్శించారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. బందరు పోర్టును తెలంగాణ ప్రభుత్వానికి ఎంతకు అమ్మేశారని దేవినేని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం క్విడ్ ప్రోకో ద్వారా తెలంగాణకు ఇచ్చేసిందని విమర్శించారు. తమపై పదేపదే ట్వీట్లు పెట్టే విజయసాయి రెడ్డి.. ఇటీవల జరిగిన సెర్బియా అరెస్టులపై ఎందుకు ట్వీట్ చేయలేదని పరోక్షంగా నిమ్మగడ్డ ప్రసాద్ అరెస్టును ప్రస్తావించారు. బెయిల్‌పై తిరుగుతున్న ఆయన తమను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. బందరు పోర్ట్‌పై సీఎం జగన్ ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు. బందరు పోర్టుపై ప్రభుత్వం ఇచ్చిన రహస్య జీవోలను బహిర్గతం చేయాలని కొల్లు రవీంద్ర అన్నారు. ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి జగన్ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com